APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్ వార్త
గోదావరి స్పెషల్ బులిటెన్
తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 119 | సెప్టెంబర్ 17 గురువారం 2026 | పేజీలు : 8 | వెల : 5 రూ.

## తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణం కోసం టెండర్లు పిలిచాం: మంత్రి పొంగులేటి

హైదరాబాద్ : మాజీ మంత్రి హరీశ్‌రావుపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. హరీశ్‌రావు భూ దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. భూదాన్ భూమిని ఆయన కుటుంబం ఎలా రిజిస్ట్రేషన్ చేసుకుంటుంది? అని ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి పొంగులేటి బుధవారం చిట్ చాట్ చేశారు. ప్రభుత్వ భూమిని ఏ ప్రభుత్వ హయాంలో అయినా రిజిస్ట్రేషన్ చేసినా తప్పేనని చెప్పుకొచ్చారు. హరీశ్‌రావు బుద్ధి ఎక్కడ పోయింది? అని నిలదీశారు. 22ఏ కింద నాలుగు లక్షల ఎకరాల భూమి మాత్రమే ఉందని.. మిగతాదంతా ప్రభుత్వ భూమేనని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంకా 40 వేల ఎకరాల భూమిని 22ఏ నిషేధిత భూమి నుంచి తగ్గించామని స్పష్టం చేశారు. 22ఏ విషయంలో చాలా కీలక నిర్ణయాలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## పాక్ తయారీ ఫెయిర్‌నెస్ క్రీములపై కేంద్రం హెచ్చరిక

పాక్ సౌందర్య ఉత్పత్తులపై కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ(సీడీఎస్‌సీఓ) కీలక హెచ్చరికలు జారీ చేసింది. పాక్‌లో తయారైనట్లు పేర్కొంటున్న 2 రకాల ఫెయిర్‌నెస్ క్రీములను అనుమతి లేకుండా విక్రయిస్తున్నట్లు గుర్తించింది. ఈ మేరకు 'గోరీ బ్యూటీ క్రీమ్', 'చాందినీ వైటెనింగ్ క్రీమ్'లను కొనుగోలు చేయవద్దని.. ఒకవేళ ఇప్పటికే కొని ఉంటే వినియోగించవద్దని సూచించింది. ఈ రెండు కాస్మొటిక్ ఉత్పత్తుల్లో నిర్దేశిత పరిమితులకు మించి హెవీ మెటల్స్ ఉన్నట్లు సీడీఎస్‌సీఓ తన హెచ్చరికలో పేర్కొంది. అధిక మోతాదులో ఈ మెటల్స్ ఉండటం ఆరోగ్యానికి హానికరంగా మారే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలంది. కాగా.. వినియోగదారులు వాడే సౌందర్య ఉత్పత్తులు సురక్షితంగా ఉండేలా వాటి తయారీ, దిగుమతులను డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ చట్టం-1940, కాస్మొటిక్స్ రూల్స్-2020 కింద నియంత్రిస్తారు. వీటి ఉత్పత్తులకు సంబంధించిన ప్రమాణాలను భారతీయ ప్రమాణాల సంస్థ(బీఐఎస్) నిర్దేశిస్తుంది. ఈ కాస్మొటిక్స్‌ను తయారు చేసి విక్రయించేందుకు సంబంధిత లైసెన్సింగ్ సంస్థ నుంచి అనుమతి పొందాలి. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ప్రాడక్ట్సుకు నిర్దేశిత నిబంధనల ప్రకారం కేంద్ర లైసెన్సింగ్ సంస్థ వద్ద రిజిష్టర్ అయి ఉండాలి.

# ఎన్డీయేకు బాబు మరింత కీలకం...



కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వానికి చంద్రబాబు మరింత కీలకం కానున్నారు. నిజానికి ఎన్డీయే ప్రభుత్వం ఊపిరి అంతా ఏపీలో 16 మంది టీడీపీ ఎంపీల మీద ఆధారపడి ఉంది అన్నది ఒక కఠినమైన విశ్లేషణ. బీజేపీకి 2024 ఎన్నికల్లో సీట్లు 240 దాకా వచ్చి ఆగిపోయాయి. మ్యాజిక్ ఫిగర్ కి 32 సీట్లు తక్కువ పడ్డాయి. దాంతో ఆ లోటుని ఏపీలో చంద్రబాబు టీడీపీ ఎంపీలతో పాటు బీహార్ లోని నితీష్ కుమార్ నాయకత్వంలోని జేడీయూ ఎంపీలు భర్తీ చేస్తూ వచ్చారు. ఇక చిన్న పార్టీలు మరి కొన్ని కలయికతో ఇది పూర్తి ఎన్డీయే ప్రభుత్వంగా 2024లో ఏర్పాటు అయింది. అయితే ఇపుడు నితీష్ కుమార్ జేడీయూ కొంత తేడా పాటిస్తోంది అని అంటున్నారు. ఉమ్మడి పౌర స్మృతి యూసీసీని బాహాటంగా జేడీయూ వ్యతిరేకించి విపక్షాలకు ఒక ఆయుధాన్ని ఇచ్చింది. దాంతో ఎక్కడో ఏదో జరుగుతోంది అన్న చర్చ అయితే జాతీయ స్థాయిలో చోటు చేసుకుంటోంది. ఇక చూస్తే ఒక పక్క రాజ్యాంగ సవరణ చేయాల్సిన బిల్లులతో బీజేపీ పెద్దలు కసరత్తు చేస్తున్నారు. డీ లిమిటేషన్ బిల్లు చట్టంగా మార్చడం ఒక తక్షణ అవసరంగా ఉంది. అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం తీసుకుని 2029 లో దాని ప్రకారం మూడవ వంతు సీట్లు మహిళలకు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ రెండూ బీజేపీకి రాజకీయంగా వ్యూహాత్మకంగా పనిచేసే ఆయుధాలుగా చెబుతున్నారు. వీటిని ఆమోదించుకుని 2029 ఎన్నికలకు వెళ్తే కనుక తిరుగులేదని మరో సారి అధికారం తథ్యమని భావిస్తోంది. దాని కోసం బీజేపీ పెద్దలు మెజారిటీ కూడగడుతున్న వేళ ఎన్డీయేలో కీలక మిత్రుడు జేడీయూ భిన్న స్వరం వినిపించడం మాత్రం కమలనాథులను కలవరపెడుతోంది అని అంటున్నారు. బీజేపీ అమ్ములపొదిలో ఉమ్మడి పౌర స్మృతి ఎప్పటి నుంచో ఉంది. ఇంతటి సున్నితమైన అంశాన్ని అమలు చేయాలంటే బీజేపీ మిత్రులను పరిగణలోకి తీసుకోవాలని అంటున్నారు. అయితే లేటెస్ట్ గా చూస్తే ఎన్డీయే పాలనలో ఉన్న 21 రాష్ట్రాల్లో 2029 నాటికి ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. దాంతోనే జేడీయూ గట్టిగా విభేదిస్తోంది. తాము కూడా బీహార్ ప్రభుత్వంలో భాగస్వాములమని కూడా హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో ఇపుడు అందరి దృష్టి ఏపీ మీద పడింది అని అంటున్నారు. ఈ విషయంలో ఏపీలో చంద్రబాబు ఆయన టీడీపీ ఏమి చేస్తాయి అన్నది కూడా అంతా ఆలోచిస్తున్న విషయంగా ఉంది. అయితే బీహార్ విషయంలో చూస్తే జేడీయూతో సంబంధం లేకుండా బీజేపీకి మెజారిటీ ఉంది. దాంతో ఇతర మిత్రులను కలుపుకుని ముందుకు వెళ్ళగలదు, అయితే విషయం అది కాదు జేడీయూ నుంచి వచ్చిన వ్యతిరేకత అని అంటున్నారు. జేడీయూ ఈ విధంగా వ్యతిరేకించడానికి కేవలం యూసీసీ ఇష్యూ ఒక్కటేనా లేదా ఇతర విషయాలు ఏమైనా ఉన్నాయా అన్నదే ఇపుడు కేంద్రంలోని ఎన్డీయే పెద్దలను వేధిస్తున్న ప్రశ్నగా చెబుతున్నారు. ఆ మాటకు వస్తే జేడీయూ తీరు మొదటి నుంచి కొంత తేడాగానే ఉంది అని అంటున్నారు. ఆ మధ్య కూడా నితీష్ కుమార్ ని ఉప ప్రధాని చేయాలని ఆ పార్టీ డిమాండ్ చేసింది. ఇలా అనేక విషయాల మీద తమ వైఖరి ఇదని స్పష్టం చేస్తూ వస్తోంది. అయితే ఏపీలో టీడీపీ అలా కాదు ఎన్డీయే మీద ఏ రకమైన వ్యతిరేక వ్యాఖ్యను ఇప్పటిదాకా చేయలేదని గుర్తు చేస్తున్నారు. దాంతో జేడీయూ ఇలా గొంతు పెంచిన వేళ చంద్రబాబు పాత్ర ఎన్డీయేలో మరింత కీలకం అవుతోంది అని అంటున్నారు. ఇక యూసీసీ విషయంలో కూడా అందరినీ బాలెన్స్ చేసుకుంటూ టీడీపీ ముందుకు వెళ్తుందని అంటున్నారు. అదే సమయంలో బీజేపీకి దూరంగా జరగడం చేయదని అంటున్నారు. కీలక మిత్ర పక్షాలు రెండింటిలో జేడీయూ కంటే టీడీపీ విలువ గౌరవం ఇంకా ఎక్కువగా ఎన్డీయేలో పెరుగుతుంది అని అంటున్నారు. ఎన్డీయేకు నమ్మకం అయిన మిత్రుడిగా చంద్రబాబు టీడీపీ బలంగా ఉన్నారని కూడా అంటున్నారు. రానున్న కాలంలో అంటే 2029 ఎన్నికలు దగ్గరపడే కొద్దీ ఎన్డీయేలో బాబు రాజకీయ ప్రధాన్యత పెరగడం ఖాయమని అంటున్నారు.

## బ్రిక్స్ మద్దతు ఇచ్చినా.. యూఎన్ సైబర్ క్రైమ్ ఒప్పందంపై భారత్ ఎందుకు సంతకం చేయలేదు?



ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకూ విజృంభిస్తున్న సైబర్ నేరాలను అరికట్టడానికి అంతర్జాతీయ సహకారం అత్యంత ప్రాధాన్యమైన అంశంగా మారింది. ఒక దేశంలో కూర్చుని మరో దేశంలోని వ్యక్తిని మోసం చేయడం.. విదేశీ సర్వర్లను వాడటం.. నిధులను ఇతర దేశాలకు బదిలీ చేయడం వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి ఐక్యరాజ్యసమితి 2024 డిసెంబర్‌లో 'యూఎన్ సైబర్ క్రైమ్ కన్వెన్షన్'ను ఆమోదించింది. ఈ ఒప్పందం ఎలక్ట్రానిక్ ఆధారాల సేకరణ, నేరస్థుల అప్పగింత, పరస్పర న్యాయ సహాయంలో దేశాల మధ్య వేగవంతమైన సహకారానికి ఒక అంతర్జాతీయ వేదికను కల్పిస్తుంది. 2026 సెప్టెంబర్‌లో న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సులో సభ్యదేశాలన్నీ ఈ ఒప్పందానికి మద్దతు తెలపడమే కాకుండా ఇతర దేశాలు కూడా దీన్ని ఆమోదించాలని పిలుపునిచ్చాయి. దేశంలో సైబర్ మోసాలు భారీగా పెరుగుతున్న వేళ, బ్రిక్స్ వేదికపై ఉమ్మడి పిలుపునిచ్చిన భారత్.. ఈ ఒప్పందంపై ఇంకా సంతకం చేయకపోవడం అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. భారత్ ఎందుకు వేచి చూసే ధోరణిని అవలంబిస్తోంది? భారత్ ఈ ఒప్పందాన్ని అధికారికంగా తిరస్కరించలేదు. అయితే కొన్ని సాంకేతిక, న్యాయపరమైన సవాళ్ల కారణంగానే ఆచితూచి వ్యవహరిస్తోంది. విదేశీ దర్యాప్తు సంస్థలకు భారతీయ డేటాను యాక్సెస్ చేసే వెసులుబాటు కల్పించడం, దేశ భద్రత, సార్వభౌమత్వానికి సంబంధించిన అంశాలతో ముడిపడి ఉంది. పౌరుల వ్యక్తిగత సమాచార గోప్యతను కాపాడటం, విదేశీ అభ్యర్థనలను ఏ పరిస్థితుల్లో అంగీకరించాలనే దానిపై స్పష్టమైన న్యాయ నియంత్రణ అవసరం. గతంలో కూడా సరిహద్దు దాటి కంప్యూటర్ డేటాను పొందే నిబంధనల పట్ల ఉన్న అభ్యంతరాల వల్లే భారత్ 'బుడాపెస్ట్ కన్వెన్షన్'కు దూరంగా ఉంది. భవిష్యత్తు అవకాశం ఈ ఒప్పందంలో చేరకపోయినా భారత్ ఇంటర్‌పోల్, ద్వైపాక్షిక ఒప్పందాలు , పోలీస్-టు-పోలీస్ సహకారం ద్వారా అంతర్జాతీయ దర్యాప్తును కొనసాగిస్తోంది. అయితే ఐక్యరాజ్యసమితి కన్వెన్షన్‌లో భాగస్వామి అయితే డిజిటల్ ఆధారాలను మరింత వేగంగా పొందే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఈ ఒప్పందం అమల్లోకి రావడానికి 40 దేశాల ఆమోదం అవసరం కాగా 2026 డిసెంబర్ 31 వరకు సంతకం చేసేందుకు గడువు ఉంది. పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు అంతర్జాతీయ సహకారం ఎంత ముఖ్యమో పౌరుల గోప్యత , దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం కూడా భారత్‌కు అంతే ముఖ్యం. ఈ రెండింటి మధ్య సరైన సమతుల్యతను సాధించడానికే కేంద్ర ప్రభుత్వం దీనిపై తీవ్రంగా ఆలోచిస్తోంది.

# 15 ఏళ్లుగా వివాదం.. చిన్ననాటి స్నేహితుడి సమస్యకు ప్రధాని మోదీ పరిష్కారం!

ప్రధాని నరేంద్ర మోడీ తన చిన్ననాటి స్నేహితుడికి అండగా నిలిచిన ఉదంతం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. గుజరాత్‌లోని విద్యాన్ నగర్ బి.ఎన్. స్కూల్‌లో మోడీతో కలిసి చదువుకున్న అస్గర్ అలీ వోరా(81), భాజపా ఎమ్మెల్యే నరేంద్ర మెహతాకు చెందిన నిర్మాణ సంస్థ తన భూమిని ఆక్రమించిందని ఆరోపించారు. ఈ భూ వివాదంపై సుమారు 15 ఏళ్లుగా పలుమార్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన ఆయన ఫలితం రాకపోవడంతో సెప్టెంబర్ 8న ప్రధాని మోడీని నేరుగా కలిసి న్యాయం చేయాల్సిందిగా కోరారు. యూట్యూబర్ నందన ఈ భేటీ తర్వాత ప్రభుత్వ యంత్రాంగం వేగంగా స్పందించింది. ముంబైలోని మంత్రాలయంలో సీఎం ప్రధాన కార్యదర్శి శ్రీకర్ పర్దేశి ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలో అస్గర్ అలీ వోరా, ఎమ్మెల్యే నరేంద్ర మెహతాతో పాటు స్థానిక మున్సిపల్ కమిషనర్ రాధా వినోద్ శర్మ కూడా పాల్గొన్నారు. ప్రధాని జోక్యంతో అధికారులు రంగంలోకి దిగడంతో ఈ వివాదానికి అనూహ్యంగా తెరపడింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నరేంద్ర మెహతా కీలక ప్రకటన చేశారు. తాను వివాదాస్పద భూమి కబ్జాను వదులుకుంటున్నట్లు.. ఆ భూమిపై తనకు ఇచ్చిన నిర్మాణ అనుమతులను (కన్‌స్ట్రక్షన్ పర్మిషన్) సరెండర్ చేస్తున్నట్లు టౌన్ ప్లానింగ్ శాఖకు రాతపూర్వకంగా తెలిపారు. అంతేకాకుండా తాను ఇంతకుముందు అస్గర్ అలీ వోరాపై పెట్టిన పోలీసు కేసును కూడా ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించి.. ఇరువర్గాల మధ్య సయోధ్య కుదిరిందని స్పష్టం చేశారు. ఇలాంటి ఉదంతాలు రాజకీయ నాయకులు తమ హోదాను-పరపతిని వ్యక్తిగత మిత్రుల సమస్యల పరిష్కారం కోసం సానుకూలంగా ఉపయోగించుకునే సందర్భాలను గుర్తు చేస్తాయి. ఇదే రీతిలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ సన్నిహితులు, తోటి మిత్రులు లేదా కష్టాల్లో ఉన్న సాధారణ వ్యక్తుల విజ్ఞప్తులపై స్పందించి పలు సందర్భాల్లో తగిన సహాయ సహకారాలు అందించిన ఉదాహరణలు ఉన్నాయి. ప్రజా జీవితంలో ఉన్న నేతలు తమ చిన్ననాటి మిత్రులు లేదా ఆప్తుల సమస్యలను చట్టపరమైన మార్గాల్లో పరిష్కరించడానికి చొరవ చూపడం నాయకుల మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తుంది. ప్రధాని మోడీ తన చిన్ననాటి స్నేహితుడికి ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా కేవలం




న్యాయం జరిగేలా చూడటంలో కీలక పాత్ర పోషించగా ఈ ఉదంతం దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. స్నేహం విలువను చాటుతూనే.. ప్రజాస్వామ్య వ్యవస్థలో బాధ్యతాయుతంగా వివాదాలను పరిష్కరించుకోవడానికి ఈ ఉదంతం ఒక చక్కటి ఉదాహరణగా నిలిచింది.

## పవన్ ఛాన్స్ తీసుకోవాల్సిందేనా ?



జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇక ఛాన్స్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక విధంగా చూస్తే జనసేన అధినాయకత్వానికి ఇపుడు కీలక నిర్ణయం తీసుకోవడం రాజకీయ అనివార్యతగా మారుతోంది. ఒక వైపు పార్టీని నమ్ముకుని దశాబ్దం పైగా పనిచేస్తున్న కార్యకర్తలు ఒక వైపు ఉన్నారు. మరోవైపు తాను కూటమి కట్టి నిలబెట్టిన రాజకీయ వేదిక ఉంది. దీంతో పవన్ ఇపుడు చాలా సంక్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు అని అంటున్నారు. నిజానికి చూస్తే జనసేన మిత్ర పక్షంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో తన డిమాండ్ సాధించుకోవాల్సి ఉంది. ఎందుకంటే పార్టీయే ఎవరికైనా ముఖ్యం. కార్యకర్తల అభీష్టంతోనే పార్టీలు నడుస్తాయి. వారే జీవగర్రగా ఏ పార్టీకైనా ఉంటారు. అధినేత సుప్రీం అయినా కార్యకర్తలు సైతం ఆ నిర్ణయాలను విశేషంగా ప్రభావితం చేస్తూంటారు. విషయానికి వస్తే జనసేన కోరింది ముప్పయి శాతం సీట్లు. అది న్యాయమైన డిమాండ్ గానే చూస్తున్నారు. జనసేనకు కోరిన విధంగా సీట్ల పంపిణీ చేసినా పెద్ద పార్టీ అయిన టీడీపీకి 70 శాతం ఉంటుంది. అందులో బీజేపీకి 10 శాతం ఇచ్చినా అరవై శాతం సీట్లలో పోటీ చేయవచ్చు. ఇది కూటమిలో మిత్ర ధర్మానికి కూడా సంకేతంగా ఉంటుంది. అదే కనుక జరిగితే కూటమి మరింత పటిష్టం అవుతుంది. అంతా కలిసి ఐక్యంగా పనిచేస్తారు. ఏపీలో ఉన్న మొత్తం సీట్లను వంద శాతం స్ట్రైక్ రేట్ తో గెలుచుకుంటారు అని అంటున్నారు. అయితే ఈ విషయం పైకి చెప్పినట్లుగా సింపుల్ గా కనిపిస్తున్నా అన్ని పార్టీలకీ క్యాడర్ తోనే సమస్య. పైగా టీడీపీ నూరు శాతం సీట్లలో పోటీ చేయగల సత్తా ఉన్న పార్టీ. దాంతో ఆ పార్టీలో దీని మీద ఏ మేరకు అంగీకారం కుదురుతుంది అన్నదే కీలక పాయింట్. అయితే టీడీపీ విషయంలో తమ్ముళ్ల ఆకాంక్షలు ఆలోచనలు ఎలా ఉంటాయి అన్నది పక్కన పెడితే జనసేన 2024లో కొన్ని త్యాగాలు చేసింది కాబట్టి ఆ పార్టీ ఇప్పుడు కచ్చితంగా సీట్లు అడిగి తీసుకోవాల్సిందే అని అంటున్నారు. ఈ విషయంలో పవన్ కళ్యాణ్ కచ్చితంగా వాటా సాధించాల్సిందే అని అంటున్నారు. గతంలో మాదిరిగా మొహమాటాలకు పోతే అది జనసేనకు ఇబ్బందికరంగా మారుతుంది అని అంటున్నారు. దాని కంటే మించి జనసేన సంస్థాగతంగా మరింతగా బలపడాలి అంటే సరైన పునాది ఇపుడే పడాలని అంటున్నారు. కూటమిలో ఐక్యతను కాపాడుకుంటూనే సర్దుబాటలో పయనించాలి అంటే మధ్యే మార్గాలు ఏమైనా ఉన్నాయా అన్నది కూడా ఆలోచించాల్సి ఉంది. అయితే ఇపుడు అలాంటివి కుదిరే వ్యవహారం ఉందా అన్నది మరో చర్చ. ఎందుకంటే ముప్పై శాతం సీట్లు తమకు కావాలని జనసేన బాహాటంగా ఒకసారి చెప్పిన తరువాత వెనక్కి వెళ్తే అది క్యాడర్ లో నిరుత్సాహాన్ని కలిగిస్తుంది అని అంటున్నారు. అందువల్ల కూటమి పెద్దలతో సర్దుబాటు వేళ ఎలాంటి దిద్దుబాట్లు లేకుండా అనుకున్న సీట్లను సాధించుకుని వస్తే కచ్చితంగా జనసేన మరింత స్ట్రాంగ్ గా నిలిచిపోతుంది అని అంటున్నారు. 2029 ఎన్నికల నాటికి జనసేన బలంగా మారి ఆ పార్టీకి మంచి భవిష్యత్తుని కూడా ఇస్తుంది అని అంటున్నారు. దాంతో పవన్ చాన్స్ తీసుకోవాల్సిందే అన్నదే గట్టిగా వినిపిస్తోంది.

## రాజకీయాలకు ఈ కార్పొరేట్ ఇంటర్వ్యూలు ఏంది రాహుల్ సారూ?



రాజకీయాలను రాజకీయాలుగా చూసే వరకు ఎలాంటి సమస్య రాదు. ఎందుకంటే ఎవరు అవునన్నా కాదన్నా రాజకీయాలు అన్నవి ప్రజల భావోద్వేగాలకు సంబంధించినవి. వాటిని ఎప్పుడు.. ఎలాంటి సందర్భంలో ఎవరు స్పృశిస్తారు? అన్న దాని మీదనే విజయం ఆధారపడి ఉంటుంది. రాజకీయాలు ఎప్పటికి మ్యాథ్స్ కావు. అలా అని లెక్కలు లేకుండా రాజకీయాలు నడపటం అంత తేలికైన పని కాదు. కానీ.. రాజకీయాల్ని లెక్కలతో బంధించి.. దానికో ఫార్ములా సిద్ధం చేసి.. అలా నడుచుకోవాలన్న ఆలోచన తప్పు. ఈ విషయాన్ని వృద్ధ కాంగ్రెస్ మిస్ అవుతున్నట్లుగా కనిపిస్తోంది. గడిచిన తొమ్మిది రోజులుగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు రాహుల్ గాంధీ.. ప్రియాంక వాద్రాలు చేస్తున్న ఇంటర్వ్యూల మారథాన్ ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని చెప్పాలి. యూట్యూబర్ నందన అఖిల భారత కాంగ్రెస్ కమిటి (సింపుల్ గా చెప్పాలంటే ఏఐసీసీ)ని ప్రక్షాళించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా పాత నీరు స్థానే కొత్త నీరును తీసుకురావాలని తపిస్తోంది. అదే.. తమ పార్టీ తీరుతెన్నులను పూర్తిగా మార్చేస్తుందని భావిస్తోంది. ఇందుకు సంప్రదాయపద్ధతులు.. రాజకీయ పార్టీలు అనుసరించాల్సిన మార్గాల్ని వదిలేసి.. రాహుల్, ప్రియాంకలు కార్పొరేట్ మార్గాన్ని ఎంచుకున్నట్లుగా కనిపిస్తోంది. ఈ నెల 7నుంచి కొత్త కార్యదర్శుల పదవుల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. ఈ ఇంటర్వ్యూ కమిటీలో రాహుల్, ప్రియాంక, కేసీ వేణుగోపాల్ ముగ్గురు కలిసి గడిచిన తొమ్మిది రోజులుగా బ్యాచుల వారీగా మొత్తం130 మంది ఆశావాహులను పిలిచి ప్రశ్నించారు. వారిచ్చిన సమాధానాలను నోట్ చేసుకున్నారు. త్వరలో ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి ఏం చేస్తారన్న దానికి సంబంధించి పలు ప్రశ్నలు వేసినట్లుగా చెబుతున్నారు. ఈ సందర్భంగా వారి బయోడేటాను.. పార్టీలో వారు ఇప్పటివరకు చేసిన పనులు.. నిర్వహించిన బాధ్యతలు.. తదితర అంశాల్ని సేకరించినట్లుగా చెబుతున్నారు. ప్రస్తుతం ఏఐసీసీలో 64 మంది కార్యదర్శులు ఉన్నారు. వారికి వివిధ రాష్ట్రాల బాధ్యతలు అప్పగించారు. వీరందరితోనే భేటీ కావటంతో పాటు.. వీరి పని తీరును రాహుల్, ప్రియాంక, కేసీ వేణుగోపాలు కలిసి సమీక్షించారు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఇప్పుడున్న వారిలో సగం మందికి స్థానచలనం కల్పించి.. కొత్త వారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. అదే సమయంలో ఇంటర్వ్యూలకు హాజరైన నేతలతో మీడియా ప్రతినిధులు మాట్లాడినప్పుడు.. ఇంటర్వ్యూలో భాగంగా తమను ఏమేం ప్రశ్నల్నిఅడిగారో కూడా చెప్పేయటం కనిపిస్తుంది. ఎన్నికల్లో కాంగ్రెస్ పెద్దగా విజయాలు సాధించని రాష్ట్రాలు.. ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో పార్టీ పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకొచ్చేందుకు మీరైతే ఏం చేస్తారు? అని ప్రశ్నించినట్లుగా చెప్పారు. ఫలానా రాష్ట్రానికి పంపితే.. విధులు ఎలా నిర్వహిస్తారు? అక్కడున్న సమస్యల పరిష్కారానికి ఏం చేస్తారని ప్రశ్నించినట్లుగా వారు చెప్పారు. అంటే.. కార్యదర్శులు ట్రబుల్ షూటర్ లుగా వాడటం బాగానే ఉన్నా.. ఇంతటి కీలకమైన వారి ఎంపిక ఇంటర్వ్యూలతో ఎంతవరకు సరైనది? అన్నది అసలు ప్రశ్న. నిజానికి పార్టీకి అవసరమైన వారు ఎవరు? ఎవరి సామర్థ్యం ఏమిటి? వారికున్న విశేష లక్షణాలు ఏమిటన్న విషయాల్ని ఇంటర్వ్యూలతో తేల్చేయగలుగుతారా? అన్నది మరో ప్రశ్న. దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న పార్టీ ఈ రోజున తమ పార్టీకి అవసరమైన ట్రబుల్ షూటర్ల ఎంపిక కోసం తొమ్మిది రోజులుగా ఇంటర్వ్యూలు నిర్వహించటం చూస్తే.. కాంగ్రెస్ అధినాయకత్వ ఆలోచనలు ఎలా ఉన్నాయన్నది ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

## హోటల్‌లో గంజాయి విక్రయం.. ఇద్దరి అరెస్ట్



హైదరాబాద్, : భాగ్యనగంలో మరోసారి భారీగా గంజాయి పట్టుబడింది. గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ అధికారులు అరెస్ట్ చేశారు. కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని ఓ హోటల్‌లో గంజాయి విక్రయాలు జరుపుతున్నట్లు గుర్తించారు. నిందితులు హోటల్‌లో చిన్న చిన్న ప్యాకెట్లుగా గంజాయిని విక్రయిస్తున్నట్లు ఎస్‌టీఎఫ్ అధికారులు తెలిపారు. అస్సాంకు చెందిన ధీరజ్ దాస్ (39), రబాలి అలీ(25)ని అదుపులోకి తీసుకున్న అధికారులు.. వారి వద్ద నుంచి రూ.9 లక్షలు విలువైన 17.1 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరూ గతంలో హైదరాబాద్‌లో సెక్యూరిటీ గార్డులుగా పనిచేసినట్లు విచారణలో తేలింది. జీతం సరిపోకపోవడంతో గంజాయి విక్రయాల వైపు మళ్లినట్లు ఎక్సైజ్ విచారణలో బయటపడింది. అస్సాం నుంచి గంజాయిని తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఆపై నిందితులిద్దరినీ కొండాపూర్ ఎక్సైజ్ పోలీసులకు ఎస్‌టీఎఫ్ అధికారులు అప్పగించారు.

వార్త
17-09-2026

# ఏపి నేర వార్తలు





## విహారయాత్రలో విషాదం.. స్నేహితుల కళ్ల ముందే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గల్లంతు!

పోలవరం జిల్లా చింతూరు ఏజెన్సీలో మరో విషాద ఘటన చోటుచేసుకుంది. విహారయాత్రకు వచ్చిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వరద ప్రవాహంలో గల్లంతయ్యాడు. స్నేహితుల కళ్ల ముందే యువకుడు నీటి ప్రవాహంలో కొట్టుకుపోవడంతో తీవ్ర విషాదం నెలకొంది. గల్లంతైన వ్యక్తిని విజయవాడకు చెందిన నీలేష్‌గా గుర్తించారు విహారయాత్రలో సరదాగా గడిపేందుకు వచ్చిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల బృందంలో ఒక్కసారిగా విషాదం నెలకొంది. స్నేహితుడిని కళ్ల ముందే వరద ప్రవాహం తీసుకెళ్లడంతో మిగిలిన వారంతా తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

## 21 కిలోల వెండి ఆభరణాలు, కరిగించిన వెండి ముద్దలు, ద్విచక్ర వాహనం స్వాధీనం

### ముగ్గురు అంతర్రాష్ట్ర దేవాలయాల దొంగలు అరెస్ట్

ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాల్లోని దేవాలయాలే టార్గెట్ ... దేవతా విగ్రహాలకు ధరింపజేసిన ఆభరణాలు, ప్రతిమలను సులువుగా ఎత్తుకెళ్లిన వైనం ఆధారాలు దొరకకుండా ముఖాలకు మాస్కులు, చేతులకు గ్లౌజులు ధరించి తాళం వేసిన దేవాలయాలలో దొంగతనాలు సి.సి కెమేరాలలో కన్పించకుండా వాటిని స్ప్రేయర్ ద్వారా బ్లర్ చేయడం, డివిఆర్ ఎత్తుకెళ్లడం వీరి నేర శైలి కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ పోలీసుల చాకచక్యం, నిఘా ద్వారా ప్రస్తుతం 9 దేవాలయాల దొంగతనాలు ఛేదింపు... వీరిపై పాతవి 5 కేసులున్నట్లు వెల్లడి ఎంతటి దొంగల ముఠాలైనా చట్టం ముందు తలవంచాల్సిందే. భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే చర్యలను సహించేది లేదని జిల్లా ఎస్పీ స్పష్టం ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాలలో పలు దేవాలయాలలో దొంగతనాలకు పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు, తదితర వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐపిఎస్ గారు దేవాలయాలను లక్ష్యంగా చేసుకుని భక్తుల మనోభావాలతో చెలగాటమాడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా ఆటను అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ పోలీసులు చాకచక్యంగా కట్టించారు. ముఖాలకు మాస్కులు, చేతులకు గ్లౌజులు ధరించి... సీసీ కెమెరాలపై రంగులు స్ప్రే చేస్తూ పవిత్ర ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్రాష్ట్ర నేరస్థులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 40 లక్షల విలువ చేసే 21 కిలోల వెండి ఆభరణాలు, కరిగించిన వెండి ముద్దలు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్, IPS గారు కేసు వివరాలను వెల్లడించారు.

అరెస్టయిన నిందితుల వివరాలు :

1) కురపాటి సాయి కుమార్ (27), నందమూరి నగర్, భాగ్యనగర్ 1st క్రాస్, అనంతపురం
2) కనుముక్కల చాంద్ బాషా (29), అక్కంపల్లి గ్రామం, అనంతపురం రూరల్ మండలం.
3) గుండప్పగారి సూదం (32), కొడిగినెక్కల్లి, పరిగి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.

ముఠా నేపథ్యం : అరెస్టయిన ఈ ముఠాలో కురపాటి సాయికుమార్ , కనుముక్కల చాంద్ బాషాలు ఇద్దరూ మంచి స్నేహితులు. వృత్తిరీత్యా సాయికుమార్ వాహనాల సర్వీసింగ్ సెంటర్ లో పని చేసేవాడు. చాంద్ బాషా టైల్స్ పరిచే కూలీ పనులకు వెళ్లేవాడు. ఈ ఇద్దరికి కూలీ పనుల వల్ల వచ్చే ఆదాయం వీరికున్న వ్యసనాలకు సరిపోయేవి కాదు. సులువుగా సంపాదించాలని భావించి దేవాలయాలను టార్గెట్ చేసుకున్నారు. గత ఏడాది కాలంలో ఈ ఇద్దరూ కలిసి ఇదివరకే చెరో ఆరు కేసులు... గుండప్పగారి సూదం జతయ్యాక తాజాగా ముగ్గురు కలసి ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాల్లోని దేవాలయాలలో 9 దొంగతనాలకు (కేసులు) పాల్పడ్డారు. తాళం వేసిన దేవాలయాలను టార్గెట్ చేసుకుంటారు. ఎవరూ లేని సమయాన్ని ఎంచుకుని చోరీలు చేస్తారు. నేరానికి పాల్పడే ముందు ఆధారాలు దొరక్కుండా ముఖాలకు మాస్కులు, చేతులకు గ్లౌజులు వేసుకునేవారు. సీసీ కెమెరాల్లో దృశ్యాలు పడకుండా స్ప్రేయర్ ద్వారా లెన్స్‌ను బ్లర్ చేయడం, లేదా ఏకంగా డీవీఆర్ (ఙఎ=)లనే ఎత్తుకెళ్లడం వీరి నేరశైలి. దేవతా విగ్రహాలకు అలంకరించిన వెండి ఆభరణాలు, ప్రతిమలను సులువుగా ఎత్తుకెళ్లి కరిగించి విక్రయించేవారు. చాకచక్యంగా ఛేదించిన కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ పోలీసులు కంబదూరు పరిధిలోని రాంపురం మారెమ్మ ఆలయంలో సీసీ కెమెరాలు ధ్వంసం చేసి చోరీకి పాల్పడిన ఘటనపై (జతీ.చీశీ.83/2026 బ/o 331(4), 305 దీచీూ) కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. పక్కా సమాచారంతో ఈ ముఠాను అదుపులోకి తీసుకుని విచారించగా పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుతం కంబదూరు, బ్రహ్మసముద్రం, శెట్టూరు, పామిడి, బుక్కరాయసముద్రం, రామగిరి నసనకోట ముత్యాలమ్మ ఆలయం, రొద్దంలతో పాటు కర్ణాటకలోని తుమకూరు జిల్లా కొరటగెరె, క్యాసంద్ర పరిధుల్లో జరిగిన 9 చోరీ కేసులను కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు ఛేదించారు. ఈ ముఠాలోని కురపాటి సాయికుమార్, కనుముక్కల చాంద్ బాషాలపై గతంలో జరిగిన సింగనమల పరిధిలో- 2 కేసులు, నార్పల, అనంతపురం రూరల్, గార్లదిన్నె, బీకేఎస్ పరిధుల్లో ఒక్కో కేసు చొప్పున మొత్తం 6 పాత కేసులు ఉన్నాయి. మూడవ నిందితుడైన గుండప్పగారి సూదంపైన కూడా బాడిలీ అఫెన్స్ , తదితర పాత కేసులున్నాయి. అరెస్ట్ ఇలాలి : దేవాలయాల దొంగలపై ప్రత్యేక నిఘా ఉంచాలనే జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు పర్యవేక్షణలో కళ్యాణదుర్గం రూరల్ సి.ఐ నీలకంఠ, కంబదూరు ఎస్సై లోకేష్ , ఏఎస్సై గంగాధర్ , కానిస్టేబుళ్లు ఖాజా, మహేష్, ప్రసాద్ , మోహన్ కృష్ణ, రామానాయుడు, హరీష్ లు ప్రత్యేక బృందంగా ఏర్పడి పక్కా సమాచారంతో ఈరోజు కంబదూరు చెక్ పోస్ట్ ఈ ముగ్గుర్ని అరెస్ట్ చేశారు. చట్టం ముందు తలవంచాల్సిందేలి : జిల్లా ఎస్పీ "దేవాలయాల భద్రతకు, ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు భంగం కలిగిస్తే ఎంతటి ముఠాలైనా చట్టం ముందు తలవంచాల్సిందే. పవిత్ర స్థలాల్లో చోరీలను సహించేది లేదు" అని ఎస్పీ జగదీష్ గారు స్పష్టం చేశారు. చాకచక్యంగా వ్యవహరించి కేసును ఛేదించిన కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ పోలీసు అధికారులను, సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

## పోక్సో కేసులో ఒకరికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష...రూ.15 వేల జరిమానా.. బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం

ఈమేరకు అనంతపురం పోక్సో న్యాయస్థానం తీర్పు వెలువరింపు మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తి శిక్షపడేలా కృషి చేసిన అధికారులందర్నీ అభినందించినలి జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ గారు ఓ మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష పడింది. ఈ మేరకు అనంతపురం పోక్సో (ఙూజుూ) ప్రత్యేక న్యాయస్థానం మంగళవారం సంచలన తీర్పు వెలువరించింది.

కేసు వివరాలివీ .. అనంతపురం కక్కలపల్లి పంచాయతీ పరిధిలోని ఓ కాలనీకి చెందిన 17 ఏళ్ల బాలికపై 2021లో లైంగిక దాడి జరిగింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు అనంతపురం మహిళా పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 11/2021 పోలీసులు కేసు నమోదు చేశారు. సమగ్ర విచారణ జరిపిన న్యాయస్థానం, నిందితుడిపై మోపబడిన అభియోగాలు రుజువు కావడంతో క్రింది విధంగా తీర్పు ప్రకటించింది. ముఖ్య నిందితుడికి శిక్ష : అనంతపురం బిజెపి కొట్టాలకు చెందిన ప్రధాన నిందితుడు (A-1) జొన్న వెంకటేష్‌కు 366, 376 IPC మరియు పోక్సో చట్టంలోని వివిధ సెక్షన్ల కింద 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 15,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించకుంటే మరో 4 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని స్పష్టం చేసింది. రూ. 5 లక్షల పరిహారం : బాధితురాలికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా (నష్టపరిహారం) మంజూరు చేయాలని కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.

పోలీసులకు ఎస్పీ అభినందనలు : ఈ కేసులో పక్కా ఆధారాలు సేకరించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి ఐఓలు కె. ధరణి కిషోర్ (ప్రస్తుతం ఎస్బీ ఇన్‌స్పెక్టర్), ఎ. శ్రీనివాసులు (ప్రస్తుతం తిరుపతి అడిషనల్ ఎస్పీ), పర్యవేక్షణ అధికారి డీఎస్పీ ఎమ్. శివప్రసాద్, కోర్టు కానిస్టేబుల్ డి. కిరణ్ కుమార్ (ూజ 2530)లను జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐపిఎస్ గారు అభినందించారు.

## అంతరిక్షంలో ఆయుధాలు.. అమెరికా తొలిసారి అంగీకారం

అమెరికా అంతరిక్షంలో ఆయుధాలను మోహరించిన విషయాన్ని తొలిసారి బహిరంగంగా అంగీకరించింది. శత్రు దేశాల నుంచి తమ బలగాలను రక్షించుకోవడానికి 'ఆన్-ఆర్బిట్ స్పేస్ కంట్రోల్ వెపన్స్' అందుబాటులో ఉన్నాయని అమెరికా ఎయిర్‌ఫోర్స్ కార్యదర్శి ట్రాయ్ మైంక్ వెల్లడించారు. శత్రు ఉపగ్రహాలను ధ్వంసం చేసేలా లేదా వాటి సంకేతాలను అడ్డుకునేలా ఇవి పనిచేస్తాయని స్పేస్ ఫోర్స్ తెలిపింది. ఈ పరిణామం చైనా, రష్యాలతో అంతరిక్షంలో కొత్త ఆయుధ పోటీకి దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## క్లూలు లేని పరిస్థితిలోనూ బంగారు నానుతాడు లాక్కెళ్లిన కేసు ఛేదన -- ముద్దాయి అరెస్ట్

వీరులపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒంటరిగా గేదెలు మేపుకుంటున్న వృద్ధ మహిళపై దాడి చేసి, ఆమె మెడలోని బంగారు నానుతాడును బలవంతంగా లాక్కొని పరారైన ఘటనపై Cr.No.145/2026 U/s 304(2) దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 12.09.2026 తేదీన ముద్దాయి తన్నీరు కార్తీక్, తండ్రి: నరసింహారావు (లేట్), వయస్సు 26 సంవత్సరాలు, దీజ-వడ్డెర, గూడెం మాధవరం గ్రామం, వీరులపాడు మండలం, వృద్ధ మహిళ ఒంటరిగా ఉన్న విషయాన్ని గమనించి, జనసంచారం తక్కువగా ఉన్న ప్రదేశంలో ఆమెపై దాడి చేశాడు. ముఖాన్ని కప్పుకొని, రోడ్డుపక్కన ఉన్న రాయితో ఆమె తలపై కొట్టి, ఆమె మెడలోని బంగారు నానుతాడును లాక్కొని మోటార్ సైకిల్‌పై అక్కడి నుండి పరారయ్యాడు.

## పెన్షన్ దారులకు గుడ్ న్యూస్

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్



గోకవరంసెప్టెంబర్ 16 జి ఎస్ బి వార్త : ఏపీలో పెన్షన్ల దరఖాస్తు గడువు పెంపు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల దరఖాస్తు గడువును ఈ నెల 18 వరకు పొడిగించినట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రకటించారు. స్వర్ణ గ్రామాలు, వార్డుల్లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 62 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు.

## నూతన పెన్షన్ల కోసం 38,500 దరఖాస్తులు:

### కలెక్టర్ కీర్తి చేకూరి



గోకవరం సెప్టెంబర్ 16 జి ఎస్ బి వార్త : జిల్లాలో నూతన పెన్షన్ల కోసం ఇప్పటివరకు 38,500 దరఖాస్తులు అందగా, అందులో 37,411 దరఖాస్తులు ఆమోదం కోసం పెండింగ్లో ఉన్నాయని కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం తెలిపారు. వచ్చిన అర్జీలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తును తదుపరి ప్రక్రియకు పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు.

## గణపతి మండపాలకు కంబాల ఆర్థిక భరోసా....

### గోకవరం, రాజమండ్రి, రాజానగరంలో పలు మండపాల సందర్శన....



గోకవరం, సెప్టెంబర్ 16జి ఎస్ బి వార్త : గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా గోకవరం, రాజానగరం రాజమండ్రి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు సోమవారం సందర్శించారు. ఆయా మండపాల్లో స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవాల నిర్వహణకు ఆర్థిక సహకారం అందించారు. తొలుత గోకవరం కృష్ణునిపాలెం రోడ్డులోని పాలెపు వారి తోట వీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కంబాల శ్రీనివాసరావు దంపతులు దర్శించుకున్నారు. నూతన సౌండ్ సిస్టమ్‌ను ప్రారంభించారు. అనంతరం గుబ్బాలమ్మ కాంప్లెక్స్ యూత్ ఆధ్వర్యంలో గుబ్బాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 25 అడుగుల భారీ గణపతి మండపాన్ని సందర్శించారు. ప్రత్యేకంగా తయారు చేసిన భారీ లడ్డూను ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా గణపతి నవరాత్రి మహోత్సవాల నిర్వహణకు కంబాల శ్రీనివాసరావు రూ.15 లక్షల భారీ విరాళాన్ని ప్రకటించి ఇప్పటివరకు రూ. 10 లక్షలు అందించారు. అలాగే ఆర్కే లాడ్జి వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని, డ్రైవర్స్ కాలనీలో విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంతో పాటు అదే వీధిలోని పలు మండపాలను ఆయన సందర్శించారు. రామన్నదొర వీధి, దాసరి వారి వీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను కూడా దర్శించుకుని, అన్నసమారాధనకు సహకారం అందిస్తానని వెల్లడించారు. కంబాల శ్రీనివాసరావు ఆయా మండపాలను సందర్శించిన సందర్భంగా కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం రాజమండ్రి గోకవరం బస్టాండ్ వద్ద శ్రీ నాగదేవి ఆటో రిక్షా ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, వినాయక మండపాన్ని సందర్శించి రూ.10 వేల విరాళం అందించారు. మున్సిపల్ కాలనీలో వాంబే యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపానికి సందర్శించి, రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా మున్సిపల్ కాలనీ రత్నం వీధిలో ఏర్పాటు చేసిన రెండు గణపతి మండపాలను సందర్శించి ఒక్కో మండపానికి రూ.5 వేల చొప్పున, మొత్తం రూ.10 వేల విరాళాన్ని అందజేశారు. అనంతరం రాజానగరం గ్రామంలో ఏర్పాటు చేసిన 25 అడుగుల మహా గణపతి విగ్రహాన్ని కంబాల శ్రీనివాసరావు దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులకు రూ.30 వేల విరాళం అందించి, అన్నసమారాధన కార్యక్రమానికి కూడా తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు....

## పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల



గోకవరం సెప్టెంబర్ 16 జి ఎస్ బి వార్త : AP: రాష్ట్రంలో SI, కానిస్టేబుల్ ఉద్యోగాలకు SLPRB నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ విభాగాల్లో 378 SI పోస్టులు, 1156 కానిస్టేబుల్ జాబ్స్ ను భర్తీ చేయనుంది సివిల్ SI 253, AR 116, SPF SI 9 పోస్టులున్నాయి. సివిల్ కానిస్టేబుల్ 542, AR 285, ఫైర్మెన్ 158, జైల్ వార్డర్స్ (మెన్) 150, వార్డర్స్(ఉమెన్) 21 పోస్టులున్నాయి. అప్లికేషన్, ప్రిలిమినరీ ఎగ్జామ్ డేట్స్ త్వరలో వెల్లడించనున్నట్లు బోర్డు పేర్కొంది.

## ఆశీర్వాద దీపాన్ని వెలిగించాలి

సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీగారి పుట్టినరోజు సందర్భంగా

గోకవరం మండలంలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటిదగ్గర ఆశీర్వాద దీపాన్ని వెలిగించాలి

ఇనకోటి బాపన్నదొర



గోకవరం సెప్టెంబర్ 16 జి ఎస్ బి వార్త : గోకవరం మండల అధ్యక్షులు ఇనుకోటి బాపన్న దొర మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జి గుజరాత్ సీఎంగా 13 సంవత్సరాలు భారతదేశ ప్రధానిగా 12 సంవత్సరాలు దేశానికి చేసిన అభివృద్ధి ప్రజలకు చేసిన సేవ 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సేవా సంకల్ప్ అభియాన్‌లిసెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 17వ తేదీ వరకు దేశవ్యాప్తంగా వైభవోపేతంగా నిర్వహించేటటువంటి కార్యక్రమాల్లో భాగంగా ఆంధ్ర రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారు జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు గారి ఆదేశాల మేరకు గోకవరం మండలంలో మండల సీనియర్ నాయకులు మట్ట మంగరాజు గారు పర్యవేక్షణలో ప్రధాని నరేంద్ర మోడీ గారు పుట్టినరోజు సందర్భంగా రేపు ఉదయం 10 గంటలకు సీనియర్ నాయకులు బత్తుల వెంకన్నబాబు గారు మండల శాఖ ఆధ్వర్యంలో శ్రామికులకు వస్త్రధానము వృద్ధులకు పండ్లు వితరణ యువ నాయకుడు కర్రీ సూర్య మణికంఠ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమముశాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ గారు కి ఆ భగవంతుడు ఆశీర్వాదంతో పరిపూర్ణమైన ఆరోగ్యంతో దీర్ఘాయుష్షుతో జీవించాలని పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటిదగ్గర సాయంత్రం 6 గంటలకు ఆశీర్వాద దీపాన్ని వెలిగించాలని ఆ దీపం వెదజల్లే ప్రకాశవంతమైన కాంతి ఏ విధంగా చీకటిని తొలగిస్తుందో అదే విధంగా మనందరి జీవితాల్లో వెలుగులు నిండి సుఖ సంతోషాలతో ఉండాలని ప్రధాని నరేంద్ర మోడీ గారి వికసిత్ భారత్ 2047 సంకల్పం నెరవేరాలని అదేవిధంగా ఈ నెల రోజులు పాటు. సేవా సంకల్ప్ అభియాన్. కార్యక్రమాలకు గోకవరం మండల ఇన్చార్జిలుగా ఉన్న తామర్ల రాంబాబు కర్రీ సూర్య మణికంఠ తొట్ట మల్లేశ్వరరావుతో పాటు గోకవరం మండల శాఖ సమిష్టిగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను

## పింఛన్లకు అర్హత కల్పించాలని వినతి



సామర్లకోట, సెప్టెంబర్ 16, జి ఎస్ బి వార్త : సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో ఫిబ్రవరిలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో మృతి చెందిన పలువురు కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అందించే ఎన్టిఆర్ భరోసా ఫించన్లు అందడంలేదనీ సామర్లకోట కుమ్మరివీధికి చెందిన ఏడిద శ్రావణి,దర్శిపాటి రాజేశ్వరి, కాతేటి రోజాలు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పెన్షన్ నమోదు కోసం వచ్చిన వారు మాట్లాడుతూ తమ భర్తలు అగ్నిప్రమాదం లో మృతిచెంది 7 నెలలు కావస్తున్నా తమకు ఫించన్ అందడంలేదన్నారు. అయితే ఇప్పుడు నూతన ఫించన్ లకు దరఖాస్తు చేసుకునేందుకు సచివాలయానికి వెళ్లగా తమకు మ్యాపింగ్ అవ్వడం లేదని సిబ్బంది చెబుతున్నారన్నారు. తమకు వేరుగా రేషన్ కార్డులు ఉన్నప్పటికీ మ్యాపింగ్ కారణంతో తమకు ఫించన్ మంజూరు చేయడంలేదని, దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తమను ఆదుకోవాలని వారు కన్నీటి పర్యంతమయ్యారు. వీరి ఇబ్బందిపై అధికారులు స్పందించి వారికి పింఛన్లు అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

## రద్దు చేసిన బస్సు సర్వీసులను పునరుద్ధరించాలి



గోకవరంసెప్టెంబర్ 16 జి ఎస్ బి వార్త : రాజమండ్రి కి మరిన్ని సర్వీసులు పెంచాలి జగ్గంపేట షటిల్ సర్వీస్ పునరుద్ధరించాలి ఆర్టీసీ డిఎం కోరిన కూటమి నాయకులు బుధవారం ఉదయం గోకవరం ఆర్టీసీ డిపో మేనేజర్ ని ఎన్డీఏ కూటమి నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు విజయవాడ విశాఖపట్నం ద్రాక్షారామ బస్ సర్వీసులు పునరుద్ధరించాలని రాజమండ్రి కి మరిన్ని సర్వీసులు పెంచాలని జగ్గంపేట షటిల్ సర్వీస్ పునరుద్ధరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు కాలేజీల సమయంలో తగినన్ని బస్సులు నడపాలని కోరారు డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులు దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పైలా శ్రీనివాసరావు, పాలాడి శ్రీనివాసరావు, పల్లేల బాబి, ఆచంట రాజు, గండెడ్డి సన్యాసిరావు,యాళ్ళ శేషు, మోర్తా చిట్టి బాబు, జనసేన నాయకులు మహిపాల పాండు, బిజెపి నాయకులు సత్తి వెంకటరెడ్డి, ముప్పిడి నాగేశ్వరరావు, మండిగ వెంకన్న దొర, ఉంగరాల ఆది విష్ణు ముమ్మిడివరపు రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రా శబరిమలై లో ఘనంగా కొనసాగుచున్న వినాయక చవితి వేడుకలు.



అన్నవరం/శంఖవరం, (జి ఎస్ బి వార్త),సెప్టెంబర్ - 16 : శంఖవరం మండలం సిద్ది వారి పాలెం గ్రామంలో గల ఆంధ్రా శబరిమలై అయ్యప్ప ఆలయం వద్ద వినాయక చవితి వేడుకలు వైభవంగా జరుగుచున్నాయి.ఆలయ చైర్మన్ కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి ఆధ్వర్యంలో గణనాథుడికి పంచామృత అభిషేకాలు, పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా ఆంధ్ర శబరిమలైలో ఘనంగా చవితి వేడుకలు అత్యంత వైభవంగా జరిగుచున్నాయి. ఈ సందర్భంగా "గురుస్వామి కుసుమంచి శ్రీనివాసరావు" మాట్లాడుతూ, గణనాథుడు విఘ్నాలను తొలగించే దేవుడని, అందుకే ఏ శుభకార్యం మొదలు పెట్టేముందైనా, ఆది దేవుడైన గణనాథున్ని పూజించడం మన సాంప్రదాయమన్నారు.ప్రజలందరిపై గణనాథుడి ధివ్యాశీస్సులు కలకాలం ఉండాలని, విఘ్నాలను తొలగించి, శుభాలను ప్రసాదించే పర్వదినం వినాయక చవితని, అందరూ భక్తిశ్రద్ధలతో, పర్యావరణహితంగా వేడుకలను నిర్వహించాలని,భారతీయ సంస్కృతికి మూలమైన హిందువుల పండుగలలో మొదటగా వచ్చేది వినాయక చవితి పండుగ కనుక ఆది దేవునిగా కొలువబడే విఘ్నేశ్వరుని ధివ్యాశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు, అష్టైశ్వర్యాలు, కలగాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. అనంతరం గురుస్వామి కుసుమంచి శ్రీనివాసరావు ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాపై పార్టీనాయకుల సమావేశం



పెద్దాపురం, సెప్టెంబర్ 16, జి ఎస్ బి వార్త : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పెద్దాపురం ఎంపిడివో కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులకు బుధవారం అభిప్రాయ సేకరణకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో వై శ్రీహరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల పరిధిలోని పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు హాజరయ్యారు. ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్లు జాబితాపై అభ్యంతరాలపై క్లెయిమ్ లు ఉంటే తెలపాలని అధికారులు కోరారు. పెద్దాపురం మండల పరిధిలో గల 21 ఎంపీటీసీ సభ్యులకు గాను 66 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయుట జరిగిందని, దానికి సంభందించి 15న ముసాయిదా పోలింగ్ స్టేషన్లు జాబితాను ఎంపీడీవో కార్యాలయం, తహసిల్దారు కార్యాలయం, మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల పరిశీలనార్థం నోటీసు బోర్డులో ప్రచురించుట జరిగిందన్నారు. కాగా సమావేశంలో 66 డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్లు పై అభిప్రాయాన్ని కోరగా ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదని డిప్యూటీ ఎంపిడివో శ్రీహరి చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు తెలుగుదేశం పార్టీ నుండి నూనె రామారావు, పసుపులేటి సతీష్, ఆర్.బి. ప్రసన్న, పి. దొరబాబు, గుత్తుల సూర్యావతి, రేలంగి వెంకటరావు, జలధాని సుబ్రహ్మణ్యం, డి.ఏసుబాబు, డి. వరప్రసాద్, ఎస్. సాల్మన్ రాజు, జి. వెంకట్రావు, చల్లా సాయిరాం, ఎన్ ప్రసన్నకుమార్, వైసీపీ పార్టీ నుండి గవరసాన సూర్య చక్ర రావు, రంగనాథం శ్రీనివాసరావు, జనసేన పార్టీ నుండి డి. శివ బాబు తదితరులు హాజరయ్యారు.

## గర్భిణులకు సీమంతాలు...



సామర్లకోట, సెప్టెంబర్ 16, జి ఎస్ బి వార్త : 'పోషకాహార మాసం 2026: మన అంగన్‌వాడీలు - మన బాధ్యత' కార్యక్రమంలో భాగంగా సామర్లకోట మున్సిపాలిటీలోని సత్యనారాయణపురం, స్టేట్ బ్యాంక్ స్ట్రీట్ అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణులకు సీమంతం కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సిడిపివో జి ఉష ఆధ్వర్యంలో అంగన్వాడీ సూపెర్‌వైజర్ ఎండి సుల్తానా బీబీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణపురం హెచ్ఎం సి కనకదుర్గ, స్టేట్ బ్యాంక్ స్ట్రీట్ హెచ్ఆర్ శైలజ, అంగన్‌వాడీ కార్యకర్త ఎ అనిత, సిహెచ్‌ఎస్ లక్ష్మి, ఏఎన్ఎం, బేబి, రామలక్ష్మి, ఆశా పి పార్వతి, అనంతలక్ష్మి, అంగన్ వాడీ మానిటరింగ్ కమిటీ సభ్యులు, గర్భిణులు, తల్లులు పాల్గొన్నారు.

# 50 ఏళ్ళకే పింఛన్ హామీ అమలు చెయ్యాలంటూ నిరసన



సామర్లకోట, సెప్టెంబర్ 16, జి ఎస్ బి వార్త : ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు 50 సంవత్సరాల కే ఫించన్ అందచేస్తామని హామీ ఇచ్చి నేడు మాట తప్పారని మాలమహానాడు జిల్లా కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ నేతల హరిబాబు, నాయకులు చిట్టిమాని శ్రీవాసరావులు అన్నారు. సామర్లకోట మున్సిపల్ కార్యాలయం వద్ద ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు చెంది 50 సంవత్సరాలు నిండిన పలువురు ప్రజలతో కలిసి బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని, దానిలో భాగంగా 50 సంవత్సరాలు నిండిన ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీలకు ఫించన్ లు అందచేయాలని డిమాండ్ చేశారు. అలాగే పలువురు అర్హులైన లబ్ధిదారులకు సైతం మ్యాపింగ్ సాకుతో ఫించన్ అందచేయడం లేదని, దీనిపై అధికారులు స్పందించి అర్హులైన వారికి ఫించన్ అందేవిధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్యం చంద్రరావు, కరణం రాజ్.కుమార్, రెడ్డి వాసు, చిట్టిమాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రూ.3.20 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**ఆరు ప్రాంతాల్లో బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**

**దశలవారీగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం**



కాకినాడ సిటీ సెప్టెంబర్ 16 జి ఎస్ బి వార్త : కాకినాడ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబు స్పష్టం చేశారు. తుఫాన్లు, భారీ వర్షాల వల్ల నగరంలో దెబ్బతిన్న రోడ్ల పునర్నిర్మాణంలో భాగంగా బుధవారం ఆరు ప్రాంతాల్లో సుమారు రూ.3.20 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నగర అభివృద్ధికి సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించి పనులను దశలవారీగా ముందుకు తీసుకెళ్తున్నట్లు వెల్లడించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనుకూల ప్రాంతాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ: నగరంలో ఓపెన్ డ్రైనేజీల వల్ల ఎదురవుతున్న చెత్త పేరుకుపోవడం, దోమల బెడద వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాకినాడ సముద్ర మట్టానికి తక్కువ ఎత్తులో ఉండటం వల్ల ఎదురయ్యే సాంకేతిక సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతానికి అనుకూలమైన ప్రాంతాలను గుర్తించి సర్వేలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టి, వాటి ఫలితాల ఆధారంగా నగరవ్యాప్తంగా విస్తరిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రోడ్లు, తాగునీరు, పార్కులు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, ఎన్డీఏ కూటమి నేతలు మల్లిపూడి వీరు, పలివెల రవి అనంత కుమార్, గురుసు దుర్గారావు, ఆకుల జాన్ వెస్లీ, చింతపల్లి తాతారావు, గెద్దం పూర్ణ చంద్రశేఖర్, తెప్పల రామలింగేశ్వరరావు, బూడి ప్రకాష్, పాలిక నాని, నల్లూరు తులసి శ్రీనివాస్, మల్లాడి గంగాధరం, మల్లిపూడి కుమార్, దేవి జయలక్ష్మి, గుమ్మల్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత హోంగార్డుల కుటుంబాలకు పోలీసుల 'చేయూత'

**ఒక్కో కుటుంబానికి దాదాపు రూ.1.83 లక్షల చొప్పున ఆర్థిక సాయం**

**చెక్కులు అందజేసిన కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్**



కాకినాడ సిటీ సెప్టెంబర్ 16 జి ఎస్ బి వార్త : విధులు నిర్వహిస్తూ అకాల మరణం చెందిన హోంగార్డుల కుటుంబాలకు కాకినాడ జిల్లా పోలీసు యంత్రాంగం బాసటగా నిలిచింది. ఇటీవల మృతి చెందిన హెచ్‌జీ-158 ఎన్. వెంకటరమణ, హెచ్‌జీ-257 సి.హెచ్. సుకుమార్ రాజు, హెచ్‌జీ-77 ఎస్. సోమేశ్వరరావు కుటుంబాలకు తోటి సిబ్బంది సమకూర్చిన ఆర్థిక సహాయాన్ని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. జిల్లాలో పనిచేస్తున్న హోంగార్డులంతా స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ ఒక రోజు డ్యూటీ అలవెన్స్, డిప్యుటేషన్ హోంగార్డుల కాంట్రిబ్యూషన్‌ను విరాళంగా సేకరించారు. ఇందులో భాగంగా వెంకటరమణ కుటుంబానికి రూ.1,83,890, సుకుమార్ రాజు కుటుంబానికి రూ.1,83,180, సోమేశ్వరరావు కుటుంబానికి రూ.1,83,180 చొప్పున చెక్కులను ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. అలాగే పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి ఆయా కుటుంబాలకు అందాల్సిన ప్రభుత్వ రాయితీలు, బెనిఫిట్స్ త్వరగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. సహచరుల కష్టాల్లో పాలుపంచుకుంటూ హోంగార్డులు తమ ఒక రోజు వేతనాన్ని 'చేయూత'గా అందించడం ఎంతో అభినందనీయమని ఎస్పీ కొనియాడారు. ఇటువంటి చర్యలు సిబ్బందిలో ఐక్యతను చాటడమే కాకుండా, కష్టకాలంలో డిపార్ట్‌మెంట్ అండగా నిలుస్తుందనే నమ్మకాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డుల ఆర్ఐ ఎం. నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చి భూమిని స్వాధీనం చేసుకోండి.. రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్ : మాజీ సీఎం కేసీఆర్, కల్వకుంట్ల కుటుంబంపై అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లిలో ఉన్న కేసీఆర్ ఫాంహౌస్‌పై విచారణకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. నోటీసులు ఇచ్చి విచారణ జరపాలని.. విచారణ జరపకపోతే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. 30 రోజుల్లో విచారణ నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. కేసీఆర్ ఫాంహౌస్‌కు ఎస్సీలను యజమానులుగా చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ ఫాంహౌస్ ఆధీనంలో 700 ఎకరాలు ఉందని.. ఫాంహౌస్ భూమిని తేల్చాలని కలెక్టర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. 30 రోజుల్లోనే కేసీఆర్ ఫాంహౌస్ నుంచి భూమి స్వాధీనం చేసుకుని పేదలకు పంచుతామన్నారు. ఏ భూమినైతే శుద్ధి చేశారో అదే భూమికి ఎస్సీలను యజమానులను చేస్తామని ప్రకటించారు. కేసీఆర్‌కు తక్షణం నోటీసులు ఇచ్చి భూమి స్వాధీనం చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# ఘనంగా న్యాయవాది కృష్ణ జన్మదిన వేడుకలు



కాకినాడ సిటీ సెప్టెంబర్ 16 జి ఎస్ బి వార్త : సీనియర్ న్యాయవాది, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ కాకినాడ జిల్లా కార్యవర్గ సభ్యులు మంగా వెంకట శివరామకృష్ణ జన్మదిన వేడుకలు స్థానిక బార్ అసోసియేషన్ భవనంలో ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్, మహిళా న్యాయవాదుల సమక్షంలో శివరామకృష్ణ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏలూరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, కృష్ణ సమాజానికి, న్యాయవాద వృత్తికి అందిస్తున్న సేవలను కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి బార్ అసోసియేషన్‌కు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొని శివరామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో కాకినాడ పోలీసుల ఘనత

**63 పతకాలు కైవసంవిజేతలను అభినందించిన ఎస్పీ జి. బిందుమాధవ్**




కాకినాడ సిటీ సెప్టెంబర్ 16 జి ఎస్ బి వార్త : గుంటూరు జిల్లా అమరావతిలో ఇటీవల జరిగిన 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026' పోటీల్లో కాకినాడ జిల్లా పోలీసులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు. జిల్లా తరఫున 45 మంది క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించగా, అందులో 32 మంది ఏకంగా 63 పతకాలను కైవసం చేసుకున్నారు. వీటిలో 19 స్వర్ణాలు, 28 రజతాలు, 16 కాంస్య పతకాలు ఉన్నాయి. రాష్ట్రస్థాయిలో జిల్లా ఖ్యాతిని చాటిన విజేతలను బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారువిధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణించి జిల్లాకు గుర్తింపు తెచ్చిన సిబ్బందిని ఎస్పీ ప్రశంసించారు. క్రీడాకారులకు మార్గదర్శకత్వం వహించిన అడిషనల్ ఎస్పీ (ఏఆర్) ఎస్. శ్రీనివాసరావు, ఆర్ఐ ఎం. నరసింహ మూర్తిలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్, ఎస్బీ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ వి.జి. శ్రీహరి రావు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగుల వినూత్న నిరసన

**కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్**




కాకినాడ సిటీ సెప్టెంబర్ 16 జి ఎస్ బి వార్త : రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో ఏళ్ల తరబడి సేవలందిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని, కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లోని క్యాన్సర్ వార్డు రోగులకు పండ్లు పంపిణీ చేసి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు.?జేఏసీ రాష్ట్ర కన్వీనర్ అజయ్ కుమార్ పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్నారి, జిల్లా కన్వీనర్ కె. రాజు, జిల్లా అధ్యక్షురాలు ప్రశాంతి పాల్గొని మాట్లాడారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించిన కాంట్రాక్ట్ సిబ్బందిని ప్రభుత్వం విస్మరించడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం సూత్రం ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలి. ఏళ్ల తరబడి అభద్రత మధ్య పనిచేస్తున్న అర్హులైన కాంట్రాక్ట్ ఉద్యోగులందరి సర్వీసులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి. ప్రమాదకరమైన విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఈహెచ్ఎస్ (ఉద్యోగుల ఆరోగ్య పథకం) కార్డులు, తగిన ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. చట్టబద్ధమైన పీఎఫ్, ఈఎస్ఐ ప్రయోజనాలను ఎటువంటి కోతలు లేకుండా ప్రతి నెలా సక్రమంగా జమ చేయాలి. ఏజెన్సీల ప్రమేయం లేకుండా ప్రతి నెలా ఒకటో తేదీనే ప్రభుత్వ ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలి. శాంతియుత నిరసనల ద్వారా తమ గోడును ప్రభుత్వానికి తెలియజేస్తున్నామని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను తీవ్రతరం చేస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసీ ఆఫీసర్లు, రేడియోగ్రాఫర్లు, పారామెడికల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మరిడమ్మ ఆలయ నెల ఆధాయం రూ. 6.50 లక్షలు



పెద్దాపురం, సెప్టెంబర్ 16, జి ఎస్ బి వార్త : పెద్దాపురం శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం ఒకనెల హుండీల ఆదాయం రూ. 6,50,826 లు వచ్చింది. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16వ తేదీ వరకూ ఆలయంలో వచ్చిన హుండీల ఆధాయం లెక్కించే కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణ అధికారిణి, దేవాదాయ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమం ఆలయ ధర్మకర్త చింతపల్లి శ్రీహర్ష, దేవాదాయ తనిఖీదారు వి ఫనీంద్రకుమార్, కాకినాడ నూకాలమ్మ అమ్మవారి ఆలయ అధికారి లక్ష్మన్ ల పర్యవేక్షణలో చేపట్టారు. దీనిలో హుండీల ఆధాయంగా రూ. 6,21,222, అన్నదానం ద్వారా రూ. 29,604 వెరసి రూ. 6,50,826లు, ఇంకా బంగారం, వెండి కానుకలుగా 20 గ్రాములు 50 మిల్లీగ్రాములు బంగారం, 1కిలో 510 గ్రాములు వెండి వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారి పట్ల భక్తిశ్రద్ధలతో కానుకలు సమర్పించిన భక్తులందరికీ శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం తరఫున ఆలయ అధికారిణి విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

# ఓజోన్ పరిరక్షణ పై ర్యాలీ




సామర్లకోట, సెప్టెంబర్ 16, జి ఎస్ బి వార్త : సామర్లకోట యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ హైస్కూల్ లో ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు కె శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించిన ఈ ర్యాలీలో ఓజోన్ పరిరక్షణ పై నినాదాలు విద్యార్థిని విద్యార్థులు చేశారు. "సేవ్ ఓజోన్- సేవ్ లైఫ్", "సేవ్ స్కై సేవ్ ఓజోన్" వంటి నినాదాలు ఇచ్చి కాలుష్యాన్ని అరికట్టి ఓజోన్ పొరను కాపాడాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ సీనియర్ ఉపాధ్యాయుని ఏఎల్వీ కుమారి ఓజోన్ పరిరక్షణ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిరి, కె అరుణ, ఎస్ రామలక్ష్మి, షేక్ రజియా బేగం, భద్రమ్మ, శ్రీవల్లి, శ్రీలక్ష్మి, వెంకటలక్ష్మి, కాంతి ప్రియ, సూర్యనారాయణ, విద్యార్థులు, పాల్గొన్నారు.

# రెండో రోజూ పారామెడికల్ విద్యార్థుల కదం తొక్కిన నిరసన : రంగరాయ మెడికల్ కాలేజీ ఎదుట భారీ ధర్నా




కాకినాడ సిటీ సెప్టెంబర్ 16 జి ఎస్ బి వార్త : సమస్యలు పరిష్కరించాలంటూ కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఉన్న పారామెడికల్ విద్యార్థులు చేపట్టిన నిరసన బుధవారం రెండో రోజుకు చేరింది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రంగరాయ మెడికల్ కాలేజీ (ఆర్ఎంసీ) ప్రధాన ద్వారం ఎదుట విద్యార్థులు భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. ధర్నానుద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి. సత్యం, కార్యదర్శి సి.హెచ్. లోవరాజు మాట్లాడుతూ పారామెడికల్ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. విద్యార్థుల చేత వెట్టిచాకిరీ చేయించుకోవడం మానుకోవాలని, వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రధాన డిమాండ్లు: ప్రతి పారామెడికల్ విద్యార్థికి నెలకు రూ. 15,000 స్టైఫండ్ చెల్లించాలి. మూడేళ్ల కోర్సు కాలాన్ని ఆరేళ్ల వరకు పొడిగించే విధానాన్ని వెంటనే రద్దు చేయాలి. విద్యార్థులందరికీ సరిపడా హాస్టల్, మౌలిక వసతులు కల్పించాలి. విద్యార్థుల విద్యా, భవిష్యత్తు ప్రయోజనాలకు ప్రభుత్వం స్పష్టమైన భరోసా ఇవ్వాలి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరినీ ఏకం చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. సమస్యలు తేల్చకుంటే త్వరలోనే విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని ముట్టడిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె. సిద్దు, ఎం. గంగాసూరిబాబు, నగర అధ్యక్షుడు డి. మణికంఠలతో పాటు పారామెడికల్ విద్యార్థులు జాయిస్, కృష్ణ, జగదీష్, పార్వతి, శరణ్, భవ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐ.పోలవరం మండలంలో టీడీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం

**పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కార్యాచరణ**



ఐ.పోలవరం, సెప్టెంబర్ 16 (జీఎస్‌బీ వార్త, ): ఐ.పోలవరం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు సాగిరాజు సూరిబాబురాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయడం, పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలి ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు పార్టీ విధానాలను గ్రామస్థాయిలోకి తీసుకెళ్లాలని అన్నారు. ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.

సమష్టి కృషితో పార్టీ పటిష్టత : పార్టీ సంస్థాగత బలోపేతానికి నాయకులు, కార్యకర్తల సమన్వయం ఎంతో కీలకమని సమావేశంలో పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతంగా నిర్వహించి ప్రజలతో సత్సంబంధాలను పెంపొందించుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన పార్టీ కార్యక్రమాలు, స్థానిక సమస్యల పరిష్కారం, కార్యకర్తల భాగస్వామ్యం, ప్రజా సంబంధాల విస్తరణపై నాయకులు చర్చించారు. కార్యకర్తలు తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. మండల పార్టీ అధ్యక్షుడు సాగిరాజు సూరిబాబురాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. సమావేశంలో టీడీపీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐ.పోలవరం మండలంలో 70 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

**ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ స్టేషన్లపై అఖిలపక్ష సమావేశం**

ఐ.పోలవరం, సెప్టెంబర్ 16 (జీఎస్‌బీ వార్త, ): ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు రెండో ఆర్డినరీ మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు (ఎంపీటీసీ), జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు (జెడ్పీటీసీ) ఎన్నికలకు సంబంధించి ఐ.పోలవరం మండలంలో పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపై బుధవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఐ.పోలవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.ఎల్.ఎస్. శర్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం ఐ.పోలవరం మండల పరిధిలో మొత్తం 70 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో డి.ఎల్.ఎస్. శర్మ తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ల వివరాలను రాజకీయ పార్టీ ప్రతినిధులకు వెల్లడించి, జాబితాను పరిశీలించాలని కోరారు. పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని అధికారులు సూచించారు. అయితే పోలింగ్ స్టేషన్ల జాబితాను పరిశీలించిన అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎటువంటి అభ్యంతరాలు లేవని తెలిపారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఎస్. శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సెక్రటరీ బి. శ్రీరాములు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు మోర్త రాణి మిరియం జ్యోతి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పి. సత్యనారాయణ రాజు, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు సలాది రాజా తదితరులు పాల్గొన్నారు.



వార్త



# సాఫ్ట్ టెన్నిస్ జాతీయ పోటీలకు ఎంపికైన తాళ్లరేవు క్రీడాకారిణులకు ఆర్థిక సహాయం

### జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలి: ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు



తాళ్లరేవు, సెప్టెంబర్ 16 (జీఎస్‌బీ వార్త): తాళ్లరేవు మండలం చొల్లంగి గ్రామానికి చెందిన క్రీడాకారిణులు ఏ. దివ్యజ్యోతి, కోట భాగ్యశ్రీ సాఫ్ట్ టెన్నిస్ జూనియర్స్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో వీరు పాల్గొననున్నారు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన ప్రయాణం, ఇతర ఖర్చుల కోసం ముమ్మిడివరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు చేతుల మీదుగా క్రీడాకారిణులకు రూ.40,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. క్రీడాకారిణులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించి, చొల్లంగి గ్రామంతో పాటు తాళ్లరేవు మండలం, ముమ్మిడివరం నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అందరి బాధ్యత అని, ఆర్థిక ఇబ్బందులు క్రీడాకారుల ప్రతిభకు అడ్డంకిగా మారకుండా తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైన దివ్యజ్యోతి, భాగ్యశ్రీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారిణుల కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తాళ్లరేవు మండలానికి చెందిన సీనియర్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుష్టి వ్యాధి నివారణకు మందుల పంపిణీ



ఆత్రేయపురం (జిఎస్బి వార్త) సెప్టెంబరు 16 : కుష్టి వ్యాధి నివారణ పక్షోత్సవం లో భాగంగా ఆత్రేయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అంబేద్కర్ కోనసీమ జిల్లా డిల్ఓ ఆఫీస్ కి చెందిన డాక్టర్ ఎం రామానుజారావ్ డి ఎన్ఎం ఓ ఎస్ రుద్రరాజు ఎంపీహెచ్ఎస్ ఎస్ సూర్యనారాయణ ఎం పి హెచ్ ఎస్ డి ఎల్ ఏ టి ఓ టీము ఇంటింటికి ఎల్ సి డి సి సర్వే నిమిత్తం కుష్టివ్యాధి అనుమానిత వ్యక్తిని పరిశీలించి వ్యాధి పట్ల అవగాహన కల్పించి సూచనలు సలహాలు అందించారు . ఈ కార్యక్రమం సెప్టెంబర్ నెల 11వ తారీకు నుండి 24 వ తారీకు వరకు ఇంటింటా సర్వే చేసి అనుమానిత కేసులను గుర్తించి నిర్ధారణ అయిన కేసులకు ట్రీట్మెంట్ ఇచ్చెదరు ఈ కార్యక్రమంలో బిఎస్సి వైద్యాధికారులు పి సౌమ్య, డాక్టర్ హైమశ్రీ, సిహెచ్ఓ అరుణకుమారి హెచ్ వి నిర్మల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీటీసీ/జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి ఎంపీడీవో ఆఫీస్ లో మీటింగ్



ఆత్రేయపురం (జి ఎస్ బి వార్త) సెప్టెంబరు 16 : ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయములో బుధవారం ఉదయం. గం.11.00 లకు ఎంపీటీసీ/జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి ముసాయిదా (ఐతీఖట్) పోలింగ్ స్టేషన్లపై అభ్యంతరాలు మరియు సూచనలు స్వీకరించుటకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపిడిఓ శ్రీ పి.వి.ఆర్.కె.రాజు సమావేశము నిర్వహించియున్నారు. ఈ సమావేశంలో వీాఙ/ాఙ ఎన్నికలకు సంబంధించి రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయడమైనది. ముసాయిదా పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు, మార్పులు లేదా సూచనలు ఉన్నట్లయితే, వాటిని నిబంధనలు మరియు మార్గదర్శకాలకు అనుగుణంగా సమర్పించవలసిందిగా తెలియజేయడమైనది. ఈ సమావేశములో రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి.రామ స్వరూప్, డిప్యూటి ఎంపిడిఓ, కె.రమేష్ బాబు, మండల పరిషత్ సిబ్బంది ఉన్నారు.

# సర్ సివి రామన్ స్కూల్ అమలాపురం విద్యార్థుల విజయ ప్రభంజనం



అమలాపురం సెప్టెంబర్ 16( జి.ఎస్ బి వార్త ) : విజయవాడ విజ్ఞాన్ విహార్ స్కూల్ వ నందు నిర్వహించిన అయిదవ ఆంధ్ర ప్రదేశ్ గట్కా ఛాంపియన్షిప్ పోటీలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తరుపున పాల్గొన్నటువంటి సర్ సివి రామన్ విద్యార్థిని విద్యార్థులు వ్యక్తిగత మరియు గ్రూప్ ఈవెంట్స్ నందు ద్వితీయ తృతీయ స్థానములు సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులను సివి రామన్ స్కూల్ డైరెక్టర్ రవణం వేణుగోపాల్ రావు అభినందించినారు ఈ కార్యక్రమంలో కొరసా బుజ్జి. కురసా వెంకన్న తదితర పెద్దలు పాల్గొని క్రీడాకారులు మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులని అభినందించినారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ క్రీడలు పిల్లల మానసిక వికాసానికి శారీరక అభివృద్ధికి ద్రోహత పడతాయని తెలియజేసినారు మరియు విద్యార్థులంతా కూడా క్రీడలలో పాల్గొనాలని అన్నారు ఈ కార్యక్రమంలో సివి రామన్ కరస్పాండెంట్ ఆర్ కుమార్ ప్రిన్సిపల్ బి కేశవరావు. హెచ్ఎం రాజా మరియు ఉ పాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజముద్రతో భూ యాజమాన్యులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ ముందుచూపుకు నిదర్శనం చంద్రన్న ధ్యేయం

### మడకం బాపన్న దొర రాష్ట్ర టీడీపీ ఎస్టీసెల్ ఉపాధ్యక్షులు....



రంపచోడవరం సెప్టెంబర్ 16 జి ఎస్బీ వార్త : పోలవరం జిల్లా రంపచోడవరం మండలం పోక్స్ పేట స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి గారి సూచనల మేరకు రాజముద్రతో భూ యాజమాన్యలకు పట్టాదారు పాస్ పుస్తకాలు రెండు గ్రామాలకు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేస్తూ రైతులందరూ ఆనంద వ్యక్తం చేయడం కూటమి సభ్యుల ద్వారా అందించడం ఆనందంగా ఉందని గత ప్రభుత్వం సర్వే రాళ్ళకు బొమ్మలు, రైతు పట్టాలకు బొమ్మలు, కుల ధ్రువీకరణ పత్రాలకు బొమ్మలు, పుస్తకాలకు బొమ్మలు, సచివాలయాలకు, హాస్పిటల్ కి, స్కూళ్లకు రంగుల ద్వారా కొన్ని వేలకోట్లు ప్రజాధనం గత ప్రభుత్వం వృధా చేయడం జరిగిందని అటువంటి తప్పిదాలు జరగకుండా రాజముద్రతో భూ యజమాని రైతు ఫోటో పంపిణీ చేయడం జరుగుతుందని చూపుకు నిదర్శనం పాలన అని తెలియజేస్తూ మీకుఅందిస్తున్న రాజముద్ర పట్టా క్యూఆర్ కోడ్ ద్వారా ఎఫ్ఎంబి మ్యాప్ ద్వారా మీ ఫోన్ ద్వారా సరిహద్దులు తెలుసుకోవచ్చని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెంటపాటి అనంత మోహన్ రంపచోడవరం టిడిపి మండల అధ్యక్షులు, అడబాల బాపిరాజు అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు, కారం సురేష్ బాబు రంపచోడవరం టిడిపి మాజీ మండల అధ్యక్షులు, పండా బాబి నియోజవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు, కోస్ నాగన్న దొర ప్రధాన కార్యదర్శి, కుంజం బాపన దొర శ్రీ గడి బాపనమ్మ తల్లి చైర్మన్, సారపు జోగి దొర గ్రామ కమిటీ అధ్యక్షులు, మడి నరసింహులు నీటి సంఘ అధ్యక్షులు, సారపు లక్ష్మి, తాటి రామయమ్మ, కారం రాజగోపాల్, పడకం బుజ్జి దొర, చోడి నరేష్, శివ, రెవిన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, రైతులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీ ఫోటోగ్రఫీ అభివృద్ధి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం



కాకినాడ సిటీ సెప్టెంబర్ 16 జి ఎస్ బి వార్త : ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అభివృద్ధి సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది బుధవారం కాకినాడలోని అంబేద్కర్ భవనంలో కార్యవర్గంను కాకినాడ సిటీ ఎమ్మెల్యే వెంకటేశ్వర రావు (కొండబాబు) ప్రమాణ స్వీకారం చేయించారు. ఫోటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే వనమాడి చెప్పారు. సంఘానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు వారికి భరోసా కల్పించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా తోట సూర్య సుబ్బారావు (చంటిబాబు), ప్రధాన కార్యదర్శిగా కే సుబ్రహ్మణ్యం (మదనపల్లి మధు), కోశాధికారిగా ధారా సాయికుమార్, పీఆర్వోగా గెల్లా రాజారావు, సోషల్ మీడియా ప్రతినిధిగా కోట శశాంక్'లతో ఈ కార్యవర్గం ఏర్పడింది. కాకినాడ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎంఎ ముక్తార్, జిల్లా అధ్యక్షులు తేనె లోవరాజు, ప్రధాన కార్యదర్శి ఎస్ అరుణ్ కుమార్ అనంతరం వివిధ జిల్లాల నుంచి వచ్చిన కార్యవర్గంలో ఎన్నికైన వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

# యువ ఇంజనీర్లకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆదర్శం

### : జేఎన్‌టీయూకే వీసీ ప్రొఫెసర్ చేకూరి శివరామకృష్ణ ప్రసాద్




కాకినాడ (సిటీ), సెప్టెంబర్ 16 జి ఎస్ బి వార్త : భారత సాంకేతిక రంగానికి బలమైన పునాదులు వేసిన ఇంజనీరింగ్ పితామహుడు, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆలోచనలు, పనితీరును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కాకినాడ జేఎన్‌టీయూకే ఉపకులపతి (వీసీ) ప్రొఫెసర్ చేకూరి శివరామకృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య 166వ జయంతి (ఇంజనీర్స్ డే) పురస్కరించుకుని కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రామారావుపేటలోని ఫాబిన్ ఫంక్షన్ హాల్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య చిత్రపటానికి ముఖ్య అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సదస్సులో వీసీ ప్రొఫెసర్ చేకూరి శివరామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య ఆనాట్లోనే నీటి గ్రావిటీ ఆధారంగా ఆనకట్టలు, వంతెనల నిర్మాణం చేపట్టి ఇంజనీరింగ్ వ్యవస్థలో నూతన అధ్యాయాన్ని లిఖించారని కొనియాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇంజనీర్లు అందిపుచ్చుకోవాలన్నారు. అమెరికా, జపాన్, చైనా వంటి దేశాల్లో చేపడుతున్న అధునాతన నిర్మాణాలు, వంతెనలపై అధ్యయనం చేయాలని సూచించారు. ఇంజనీరింగ్ అనేది కేవలం తయారీ రంగానికే పరిమితం కాదని, అదొక నిరంతర అభ్యాస ప్రక్రియ అని పేర్కొన్నారు.?కార్పొరేషన్ కమిషనర్ సత్యనారాయణ, జేఎన్‌టీయూ ప్రొఫెసర్లు ఉదయభాస్కర్, సుబ్బారావు, ఎస్ఈ వెంకట్రావు మాట్లాడుతూ.. దేశ నిర్మాణంలో ఇంజనీర్ల సృజనాత్మకత, నిరంతర శ్రమ ఎంతో కీలకమని స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు పీడీ ఎన్.వి.వి. సత్యనారాయణ, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, ఈఈలు మత్సరాజు, మాచిరాజు, డీఈలు ధర్మతేజ, ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, ఎలక్ట్రికల్ డీఈ ఫణీంద్ర కుమార్, కనకారావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, ఏఈలు అర్జున్, రవిలతో పాటు పలువురు ఇంజనీరింగ్ విద్యార్థులు, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకన్న నిత్య అన్నప్రసాద వితరణకు విరాళాలు

ఆత్రేయపురం ( జిఎస్బి వార్త) సెప్టెంబర్ 16 : విజయవాడ వాస్తవ్యులు శ్రీ మోడరన్ కన్స్ట్రక్షన్, ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ వారు 110116/- రూపాయలు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించినారు. వెదిరేశ్వరం వాస్తవ్యులు బలువు బంగారయ్య మరియు వారి కుటుంబ సభ్యులు 1,00,116/-రూపాయలు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించినారు.



# గోదావరి భవన్లో ఘనంగా విశ్వకర్మ జయంతి



అమలాపురం సెప్టెంబర్ 16 ( జి ఎస్ బి వార్త): సెప్టెంబర్ 17వ తారీకు జిల్లా కేంద్రమైన అమలాపురం కలెక్టరేట్లోని గోదావరి భవనం నందు ఉదయం 10:30 గంటలకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ వై. ఖోమ్. నైడియా దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు స్టేట్ ఫంక్షన్ గా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతిని నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విశ్వకర్మ జయంతి నిర్వహించాలన్నారు.

# విద్యార్థులతో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు ముఖాముఖి...



పెద్దాపురం, సెప్టెంబర్ 16, జి ఎస్ బి వార్త : కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో విద్యార్థులకు అందించిన సదుపాయాలు, చేపట్టిన కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ముఖాముఖి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి రాజా సూరిబాబు రాజు అధ్యక్షతన పెద్దాపురం మహారాణి కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, కాకినాడ జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత రెండు సంవత్సరాల కాలంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి తీసుకున్న చర్యలు, వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలు, సౌకర్యాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యా సంబంధిత సమస్యలు, కళాశాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అవసరమైన సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారి సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో వ్యాపారులకు పూర్తి రక్షణ :

### ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

### ఘనంగా రిటైల్ కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



కాకినాడ సిటీ సెప్టెంబర్ 16 జి ఎస్ బి వార్త : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వర్తకులంతా స్వేచ్ఛాయుత వాతావరణంలో వ్యాపారాలు చేసుకుంటున్నారని, వ్యాపార వర్గాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) స్పష్టం చేశారు. కాకినాడ సినిమా రోడ్డులోని వై.ఎం.వి.ఎ. హాల్లో 'ది కాకినాడ రిటైల్ కిరాణా మర్చంట్స్ అసోసియేషన్' నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చు శేఖర్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా నాళ్ళం రాజేష్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నాళ్ళం రాజేష్‌ను అసోసియేషన్ ప్రతినిధులు, క్రెడాయ్ సభ్యులు నెక్కంటి శ్రీనివాస్, చక్రధరరావు, అడబాల రాజా తదితరులు భారీ గజమాల, శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చు శేఖర్ మాట్లాడుతూ.. వ్యాపారుల సమస్యల పరిష్కారానికి సభ్యులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నూతన అధ్యక్షుడు నాళ్ళం రాజేష్ మాట్లాడుతూ, సభ్యులందరి సహకారంతో అసోసియేషన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, బచ్చు శేఖర్‌లను అసోసియేషన్ సభ్యులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూలు పూర్ణచంద్రకుమార్, శ్రీకాకుళపు సాయిరామ్, శ్రీకాకుళపు నరేష్, చెక్కా ప్రకాష్, అద్దేపల్లి గంగరాజు, దంగేటి సతీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పద్మా రామ్ క్లబ్ శ్రీనివాసరావు కి జన్మదిన వేడుకలు



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కాకినాడ జిల్లా అసోసియేషన్ ఆఫ్ ఆలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ శ్రీ పద్మా రామ్ ఎల్ ఎమ్ ఎఫ్ క్లబ్ అధ్యక్షులు కాకర్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అంబాసిడర్ అవార్డు గ్రహీత సేవలో దూసుకుపోయే. ఆలయన్స్ వనం శ్రీనివాసరావు జన్మదిన శుభాకాంక్షలు రేయన్ బో చిల్డ్రన్ హోమ్ లో చిన్నారులకు రుచికరమైన భోజనం ఏర్పాటు చేయడం జరిగింది శ్రీనివాసరావు కి జన్మదిన శుభాకాంక్షలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఇంటర్నేషనల్ ట్రెజరర్ ఆలయన్స్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అధ్యక్షులు కాకర్లపల్లి వెంకట శ్రీనివాసరావు సెక్రటరీ అనసూరి గోపాలకృష్ణ ట్రెజరర్ కొమ్మన తాతారావు ఆర్ సి రీజన్ చైర్మన్ నాగేంద్ర. తలాటం వీరభద్రరావు. పెంకె శివకుమార్. శ్రీదేవి. ప్రమీల పాల్గొని శ్రీనివాస రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కరవు భత్యాన్ని నగదు రూపంలో చెల్లించాలి :

### యర్రమోతు ధర్మరాజు వినతి

రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 16 : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, పెన్షనర్లకు రెండు విడతల కరువు భత్యం ప్రకటించడం హర్షించ తగిందేనని, అయితే పెన్షనర్లకు బకాయిలను వాయిదాలపై చెల్లించడం సరైనది కాదని ధవళేశ్వరం పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యర్రమోతు ధర్మరాజు అసంతృప్తిని వ్యక్తంచేశారు. గతంలో కూడా ఉద్యోగుల బకాయిలు తమ జిపిఎఫ్ ఖాతాల్లో జమ చేసి పెన్షనర్లకు మాత్రం నగదు రూపంలో చెల్లించేవారని, సుమారు రెండు సంవత్సరాల వరకూ అంచెలంచెలుగా చెల్లించేందుకు ఉత్తర్వులు ఇచ్చారని దీనిపై అప్పటివరకు ఎన్ని పండుటాకులు రాలిపోతాయో అగమ్య గోచరంగా ఉందని,ఓపక్క నిత్యవసరాల ధరలు పెరగడం, వైద్య ఖర్చులు తడిసి మోపిడు కావడంతో పండు టాకులు మానసిక వేదనకు గురౌతున్నారని తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల దుస్థితి గ్రహించి కరువు భత్యం (డి ఆర్) లు నగదు రూపంలో చెల్లించవలసిందిగా ధర్మరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## ఓవర్సీస్ టాప్ 5.. ఇరుముడి కంటే మా ఇంటి బంగారం ముందే!



ఈ ఏడాది తెలుగు సినిమాలకు బాక్సాఫీస్ పరంగా బాగానే కలిసొచ్చింది. మన శంకర వర ప్రసాద్ గారు, ఇరుముడి మంచి నెంబర్స్ అందుకున్నాయి. కానీ ఓవర్సీస్ వసూళ్లు మాత్రమే తీసుకుంటే లిస్ట్ కాస్త మారుతోంది. ఇండియాలో భారీగా ఆడిన ఇరుముడి ఐదో స్థానంలో ఉంటే, వరల్డ్ వైడ్‌గా రూ.100 కోట్ల దగ్గర ఆగిన మా ఇంటి బంగారం ఓవర్సీస్‌లో దాని కంటే ముందుంది. పెద్దికి టాక్ కాస్త డివైడ్ గా వచ్చినా మొదటి స్థానంలో ఉంది. రామ్ చరణ్‌కు అమెరికాతో పాటు ఇతర దేశాల్లో కూడా పెద్ద మార్కెట్ ఉంది. భారీ సినిమా కావడంతో అడ్వాన్స్ బుకింగ్స్ నుంచే మంచి నంబర్లు వచ్చాయి. చిరంజీవి మన శంకర వర ప్రసాద్ గారు సంక్రాంతి టైమ్‌లో రావడం కూడా ఓవర్సీస్‌కు బాగా కలిసొచ్చింది. ఫ్యామిలీ సినిమాలకు అక్కడ పండగ సీజన్‌లో ప్రత్యేకంగా డిమాండ్ ఉంటుంది. భారీ రిలీజ్ వలన మొదటి వీకెండ్‌లోనే పెద్ద మొత్తం వచ్చింది. సినిమా ఫుల్ రన్ ఎలా ఉన్నా, స్టార్ హీరోలకు ఓవర్సీస్ ఓపెనింగ్ ఎంత ఉపయోగపడుతుందో ఈ నంబర్‌లో కనిపిస్తోంది. సెప్టెంబర్ మిడ్ వరకు అందుబాటులో ఉన్న ట్రేడ్ లెక్కల్లో టాప్ 5 ఇలా ఉంది. 2026 తెలుగు సినిమాలు – ఓవర్సీస్ టాప్ 5 1. పెద్ది: దాదాపు రూ.53 కోట్లు 2. మన శంకర వర ప్రసాద్ గారు: రూ.43 కోట్లు ూశ్రీంశీ =ఘుఃు – మోక్షజ్ఞ డెబ్యూ.. హ్యాపీ కంటే అనుమానాలే ఎక్కువ 3. ది రాజాసాబ్: రూ.34 కోట్లు 4. మా ఇంటి బంగారం: దాదాపు రూ.28 కోట్లు 5. ఇరుముడి: రూ.22 కోట్లకు పైగా మా ఇంటి బంగారం దగ్గరే లిస్ట్ ఇంట్రెస్టింగ్‌గా మారుతోంది. సినిమా వరల్డ్ వైడ్ వసూళ్లలో దాదాపు నాలుగో వంతుకు పైగా ఓవర్సీస్ నుంచే వచ్చింది. ఇరుముడి మొత్తం వసూళ్లు దీని కంటే రెండింతలకు పైగా ఉన్నా, విదేశాల్లో మాత్రం మా ఇంటి బంగారం ముందుంది. రెండు సినిమాలకు ప్రేక్షకుల నుంచి మంచి రియాక్షన్స్ వచ్చిన మార్కెట్లు ఒకేలా లేవు. ఇరుముడి ప్రస్తుతం రూ.230 కోట్లకు పైగా వరల్డ్ వైడ్ గ్రాస్‌తో దూసుకెళ్తోంది. కానీ అందులో ఎక్కువ భాగం ఇండియా నుంచే వచ్చింది. నాలుగో వారంలో కూడా తెలుగు రాష్ట్రాల్లో మంచి షోలు కొనసాగుతుండటం అసలైన బలం. ఇక ఈ ఏడాది ఇంకా ప్యారడైజ్, ఆదర్శ కుటుంబం లాంటి పెద్ద సినిమాలు రావాల్సి ఉండటంతో ఓవర్సీస్ టాప్ 5లో కూడా మార్పులు వచ్చే అవకాశం ఉంది.

## నాని ప్యారడైజ్.. యానిమల్ రియాక్షన్ కు BGM తోడైతే

నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కుతున్న ది ప్యారడైజ్ కోసం సినీ ప్రియులు ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న ఆ యాక్షన్ ఎంటర్టైనర్ లో నాని కనిపించనున్న రగ్గడ్ లుక్ ఇప్పటికే హాట్ టాపిక్ గా మారింది. ముఖ్యంగా రెండు పొడవైన జడలతో నాని కనిపించడం హైప్ ను పెంచింది. ఇప్పుడు ఆ జడలతో చేసే ఫైట్స్ కు సంబంధించి ఫైట్ మాస్టర్ రియల్ సతీష్ చెప్పిన విషయాలు ఇంకా హైప్ పెంచుతున్నాయి. ప్యారడైజ్ లో నాని చేసే కొన్ని ఫైట్స్ నార్మల్ గా ఉండవని క్లియర్ గా తెలుస్తోంది. ముఖ్యంగా ఇంట్రడక్షన్ ఫైట్ లో నాని ఇచ్చే కొన్ని యానిమల్ రియాక్షన్స్ ప్రేక్షకులను సర్ప్రైజ్ చేస్తాయని రియల్ సతీష్ తెలిపారు. కొన్ని షాట్స్ లో జడలను నోటిలో పెట్టుకుని నాని ఫైట్ చేస్తారని ఆయన చెప్పారు. ఇలాంటి సీన్లు థియేటర్లలో చూస్తేనే అసలు కిక్ ఉంటుందని తెలిపారు. నాని రోల్ ను దర్శకుడు శ్రీకాంత్ ఓదెల చాలా స్పెషల్ గా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఆ పాత్రకు తగ్గట్టుగానే ఆయన బాడీ లాంగ్వేజ్, ఫైటింగ్ స్టైల్ ను కూడా కొత్తగా చూపించబోతున్నారు. అందులో భాగంగానే నార్మల్ హీరో చేసే ఫైట్స్ కు భిన్నంగా యానిమల్ లా రియాక్షన్ కనిపించేలా కొన్ని యాక్షన్ సీన్ల ను రూపొందించినట్లు సమాచారం. ఇప్పటికే దసరా సినిమాలో నాని యాక్షన్, ముఖ్యంగా క్లైమాక్స్ ఫైట్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ప్యారడైజ్ లో దానికి మరింత భారీ రేంజ్ లో యాక్షన్ ఉంటుందని ఫైట్ మాస్టర్స్ రామ్–లక్ష్మణ్ వెల్లడించారు. దసరాతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ యాక్షన్ సీన్లు సినిమాలో ఉంటాయని ఇప్పటికే తెలిపారు. ఆ మూవీలో నాని జడలతో చేసే ఫైట్స్ కూడా స్పెషల్ గా నిలవనున్నాయి. పొడవైన జడలు ఫైట్ సమయంలో ముఖానికి, కళ్లకు తగిలే అవకాశం ఉండటంతో యాక్షన్ టీమ్ ముందుగానే ప్రాక్టీస్ చేసింది. అసిస్టెంట్లకు జడలు వేయించి మరీ ఫైట్ మూవ్మెంట్స్ ను టెస్ట్ చేసిన తర్వాత నానితో సీన్లను కంపోజ్ చేసినట్లు ఫైట్ టీమ్ తెలిపింది. ఇక ఆ యాక్షన్ కు అనిరుధ్ రవిచందర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మరో స్పెషల్ అట్రాక్షన్ గా మారనుంది. నాని స్క్రీన్ పై చూపించే రియాక్షన్స్ కు అనిరుధ్ బీజీఎం తోడైతే థియేటర్లలో ఆ సీన్ల ఎలివేషన్ ఏ రేంజ్ లో ఉంటుందనే ఇంట్రెస్ట్ ఇప్పుడు క్రియేట్ అవుతోంది. ఇక ప్యారడైజ్ లో నానికి జోడీగా కాయదు లోహర్ యాక్ట్ చేస్తున్నారు. రాఘవ్ జోయల్, మోహన్ బాబు, సోనాలి కులకర్ణి, సంపూర్ణేష్ బాబు కీలక పాత్రలు పోషిస్తుండగా, ఈశ్వరీరావు, తనికెళ్ల భరణి, రాజా రవీంద్ర కూడా నటిస్తున్నారు. ఎస్ఎల్వీ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న ఆ మూవీ.. సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి ఇంట్రడక్షన్ ఫైట్ ఎంతలా ఆకట్టుకుంటుందో వేచి చూడాలి.



## డ్రాగన్.. మైత్రీ క్లారిటీ ఇచ్చినా డౌట్స్ పోవట్లేదే!



ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ డ్రాగన్‌ను 2027 జూన్ 11న రిలీజ్ చేస్తామని మేకర్స్ ఇప్పటికే డేట్ వేసేశారు. మధ్యలో ఎన్టీఆర్ భుజానికి గాయం కావడంతో షూటింగ్‌కు బ్రేక్ పడింది. దీంతో డేట్ మారుతుందనే టాక్ మొదలైంది. ఇరుముడి సక్సెస్ ఈవెంట్‌లో నిర్మాత రవిశంకర్ మాత్రం రెండు వారాల్లో షూటింగ్ మళ్లీ మొదలవుతుందని, ఫిబ్రవరి నాటికి మొత్తం పూర్తి చేసి జూన్‌లోనే సినిమాను తీసుకొస్తామని క్లారిటీ ఇచ్చారు. ఆ మాట వచ్చి రెండు వారాలు కూడా కాకముందే ఇప్పుడు మరో ప్రచారం మొదలైంది. షూటింగ్ అనుకున్న స్పీడ్ లో జరగడం లేదని, జూన్ డేట్ అందుకోవడం కష్టమైతే 2027 దసరా వరకు వెళ్లొచ్చనే టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై మైత్రీ నుంచి కొత్తగా ఎలాంటి ప్రకటన రాలేదు. ప్రస్తుతం అధికారికంగా ఉన్న డేట్ మాత్రం జూన్ 11నే. ఎన్టీఆర్ గాయం కారణంగా ఆరు నుంచి ఎనిమిది వారాలు విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. శ్రీలంకలో ప్లాన్ చేసిన షెడ్యూల్ కూడా ఆగిపోయింది. అందులో పాటతో పాటు కొన్ని కీలక సీన్స్ తీయాల్సి ఉందనే సమాచారం వచ్చింది. పెద్ద యాక్షన్ సినిమా కావడంతో ఒక షెడ్యూల్ వెనక్కి వెళ్లినా తర్వాతి ప్లాన్ మొత్తం సర్దుకోవాల్సి వస్తుంది. పైగా డ్రాగన్ షూటింగ్‌తో పని అయిపోదు. ప్రశాంత్ నీల్ సినిమాలకు పోస్ట్ ప్రొడక్షన్, యాక్షన్ సీన్స్, గ్రాఫిక్స్ కోసం ఎక్కువ సమయం పడుతుంది. మేకర్స్ చెప్పినట్లుగా ఫిబ్రవరిలో షూటింగ్ పూర్తయితే జూన్ రిలీజ్‌కు దాదాపు నాలుగు నెలల సమయం ఉంటుంది. పని ముందే జరుగుతుంటే ఆ గ్యాప్ సరిపోవచ్చు. కానీ షూటింగ్ మరో నెల రెండు నెలలు వెనక్కి వెళ్లితే మాత్రం జూన్ డేట్ మీద ఒత్తిడి పెరుగుతుంది ఇక్కడ నిర్మాత మాటను కూడా పక్కన పెట్టలేం. షూటింగ్‌ను ఇక పెద్ద బ్రేక్స్ లేకుండా కొనసాగించి ఫిబ్రవరిలో పూర్తి చేస్తామని రవిశంకర్ స్పష్టంగా చెప్పారు. గతంలో కూడా డ్రాగన్ ఆలస్యమవుతోందనే వార్తలు వచ్చినప్పుడు మైత్రీ టీమ్ డైరెక్ట్ గా స్పందించింది. అందుకే ఇప్పుడు వినిపిస్తున్న దసరా టాక్‌ను రిలీజ్ మారిపోయిందని తీసుకోవడానికి ఇంకా టైమ్ ఉంది. ప్రస్తుతం డ్రాగన్‌కు అసలు టెస్ట్ వచ్చే నాలుగైదు నెలలే. ఎన్టీఆర్ షూటింగ్‌లో ఎంత రెగ్యులర్‌గా పాల్గొంటారు, ప్రశాంత్ నీల్ ఫిబ్రవరి టార్గెట్‌ను అందుకుంటారా అన్నదానిపై జూన్ డేట్ ఆధారపడి ఉంటుంది.

## ఫౌజీ, వారణాసి, రాకా... పెద్ద సినిమాల పెద్ద రూట్!




ప్రభాస్ ఫౌజీ, మహేష్ బాబు వారణాసి, అల్లు అర్జున్ రాకా.. మూడు సినిమాలూ భారీ స్థాయిలోనే సిద్ధమవుతున్నాయి. కానీ రిలీజ్ దగ్గర మాత్రం ఒకే ఫార్ములా ఫాలో కావడం లేదు. ఒకప్పుడు తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళంలో రిలీజ్ చేస్తే పాన్ ఇండియా సినిమా అనేవారు. ఇప్పుడు స్టార్‌కు ఏ ప్రాంతంలో మార్కెట్ ఉంది, కథ ఎక్కడ కనెక్ట్ అవుతుంది అన్నది చూసుకుని లాంగ్వేజ్ లను పెంచుతున్నారు. ఫౌజీ విషయంలో ప్రభాస్ మార్కెట్ అడ్వాంటేజ్. బాహుబలి తర్వాత హిందీలో ఆయన సినిమాలకు భారీ ఓపెనింగ్స్ వస్తున్నాయి. ఇప్పుడు హను రాఘవపూడి తీస్తున్న పీరియడ్ కథను ఐదు భాషల దగ్గరే ఆపకుండా బెంగాలీలో కూడా రిలీజ్ చేసే ప్లాన్ ఉంది. తెలుగు సినిమాలకు ఇది రెగ్యులర్ మార్కెట్ కాదు. అయినా ప్రభాస్ సినిమాతో అక్కడ కూడా మంచి రిలీజ్ ఇవ్వాలని టీమ్ చూస్తోంది. రాజమౌళి ఇంకా పెద్ద ప్లాన్‌తో ఉన్నారు. వారణాసి సినిమా కోసం దాదాపు 50 భాషల్లో రిలీజ్ చేసే పనులు జరుగుతున్నాయి. ఆర్ఆర్ఆర్ తర్వాత రాజమౌళికి జపాన్ నుంచి అమెరికా వరకు వచ్చిన గుర్తింపు ఈసారి ఉపయోగపడనుంది. మహేష్‌కు తెలుగులో ఉన్న స్టార్‌డమ్ ఒకవైపు ఉంటే, రాజమౌళి పేరు పాన్ వరల్డ్ లో ఉంది. అందుకే సినిమాకు బయట కూడా ముందే క్రేజ్ వచ్చేలా చేస్తోంది. డబ్బింగ్ పనులు కూడా ముందుగానే మొదలయ్యాయి. రాకాకు మరో అడ్వాంటేజ్ ఉంది. అల్లు అర్జున్‌కు పుష్ప సినిమాలతో హిందీలో మంచి మార్కెట్ వచ్చింది. అట్లీకి జవాన్ తర్వాత బాలీవుడ్ ప్రేక్షకుల్లో కూడా పేరు పెరిగింది. ఒకరికి తెలుగు, హిందీ మార్కెట్ ఉంటే.. మరొకరికి తమిళం, హిందీలో మంచి గుర్తింపు ఉంది. దీపికా పదుకొణె కూడా ఉండటంతో ఉత్తరాదిలో సినిమా గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పని కొంత తగ్గుతుంది. ఇక చైనా జపాన్ లాంటి దేశాల్లో కూడా లోకల్ ఆడియెన్స్ కు కనెక్ట్ అయ్యేలా అక్కడి భాషలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు కొత్త భాషలో సినిమా రిలీజ్ చేయడం అంటే డబ్బింగ్‌తో పని అయిపోదు. అక్కడ డిస్ట్రిబ్యూటర్‌ను సెట్ చేయాలి, స్థానికంగా ప్రమోషన్స్ చేయాలి, థియేటర్లలో సరైన స్క్రీన్స్ దక్కాలి. ముఖ్యంగా బెంగాలీ లాంటి కొత్త మార్కెట్‌లో ఫౌజీకి ఈ పని రిలీజ్ దగ్గరపడిన తర్వాత మొదలవుతుంది. వారణాసికి భాషల సంఖ్య చాలా ఎక్కువ కావడంతో డబ్బింగ్ పనులను ఏడాది ముందే మొదలుపెట్టాల్సి వస్తోంది. ఈ ప్లాన్స్‌లో ముందుగా పరీక్షకు దిగేది ఫౌజీ బెంగాలీ వెర్షన్. అక్కడ సినిమాకు ఎలాంటి ఓపెనింగ్ వస్తుందన్నది ఆసక్తికరంగా ఉంటుంది. వారణాసికి మాత్రం రిలీజ్‌కు ఇంకా సమయం ఉండటంతో ఒక్కో దేశానికి సంబంధించిన వెర్షన్లు ఒక్కో ప్లాన్ ప్రకారం సిద్ధమవుతున్నాయి. రాకా విషయంలో చైనా, జపాన్ రిలీజ్‌లపై పూర్తి వివరాలు ఇంకా రావాల్సి ఉంది. ఈ మూడు సినిమాలు థియేటర్లలోకి వచ్చే సమయానికి తెలుగు సినిమా బ్రాండ్ ఇమేజ్ మరింత పెరుగుతుందని చెప్పవచ్చు.

## థియేటర్లలో హిట్.. ఇప్పుడేంటీ డిబేట్?



థియేటర్లలో ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ప్రేక్షకుల ముందుకొచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధించిన విశ్వనాథ్ అండ్ సన్స్ మూవీ.. ఓటీటీలోకి వచ్చాక మాత్రం డిబేట్ తో సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. థియేటర్లలో సినిమా చూసి మెచ్చుకున్న ప్రేక్షకుల్లో కొందరు.. ఇప్పుడు ఓటీటీలో చూసిన తర్వాత కథలోని కొన్ని విషయాలపై క్వశ్చన్స్ రైజ్ చేస్తున్నారు. అసలు వివరాల్లోకి వెళితే... వెంకీ అట్లూరి దర్శకత్వంలో కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, యంగ్ బ్యూటీ మమితా బైజు లీడ్ రోల్స్ లో తెరకెక్కిన విశ్వనాథ్ అండ్ సన్స్ మూవీ ఆగస్టు 14వ తేదీ థియేటర్లలో విడుదలైంది. ఫ్యామిలీ ఎమోషన్స్, తండ్రీకొడుకుల రిలేషన్, సరోగసీ, అరుదైన వ్యాధి వంటి ఎలిమెంట్స్ కలిపి కథను నడిపించారు మేకర్స్. థియేటర్లలో సినిమాకు మంచి రెస్పాన్స్ రావడంతో పాటు కమర్షియల్ గా కూడా సక్సెస్ సాధించింది. హ్యాపీ కంటే అనుమానాలే ఎక్కువ అయితే సెప్టెంబర్ 11వ తేదీ నుంచి నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ మొదలైన తర్వాత పరిస్థితి కొంత మారింది. ఓటీటీలో సినిమాను చూసిన కొందరు ప్రేక్షకులు.. ముఖ్యంగా లేడీస్.. స్టోరీ చూపించిన కొన్ని రిలేషన్స్ పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు సినిమా ఫ్యామిలీ స్టోరీగా చెప్పుకుంటూనే మరోవైపు డబుల్ మ్యారేజ్, ఇల్లీగల్ రిలేషన్ ను తలపించే పరిస్థితులు, భారీ ఏజ్ గ్యాప్ తో లవ్ వంటి ఎలిమెంట్స్ ను చూపించడంపై సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. నిజానికి సినిమాలో 40 ఏళ్లు దాటిన సంజయ్ విశ్వనాథ్ తన ఫ్యామిలీని కొనసాగాలనే ఉద్దేశంతో సరోగసీ ద్వారా ఒక బిడ్డను పొందుతాడు. ఆ బిడ్డకు అరుదైన వ్యాధి రావడంతో అతనికి జన్మనిచ్చిన మ్యాడీ అవసరం అవుతుంది. ఆమెను ఇండియాకు తీసుకొచ్చిన తర్వాత కథలో ఊహించని ఎమోషనల్ ట్విస్టులు వస్తాయి. అప్పుడే మ్యాడీకి సంజయ్ పై ప్రేమ పుట్టడం కథలో మెయిన్ ఎలిమెంట్ గా మారుతుంది. అదే విషయం ఇప్పుడు డిబేట్ కు కారణమవుతోంది. ఇలాంటి స్టోరీ ఎలిమెంట్స్ ను ఫ్యామిలీ ఆడియన్స్ కు ఎలా చూపించారనే ప్రశ్న కొందరి నుంచి వస్తోంది. మరికొందరు మాత్రం ఇది పూర్తిగా సినిమా స్టోరీగా మాత్రమే చూడాలని, ఎమోషన్స్ యాంగిల్ లో అర్థం చేసుకోవాలని అంటున్నారు. అదే సమయంలో బెత్లెహెం కుటుంబ యూనిట్ వంటి సినిమాలతో కూడా ఇంకొందరు ఆడియన్స్ కంపేర్ చేస్తున్నారు. ఒకే లాంటి కుటుంబ సమస్య మరో విధంగా చూపించిన ఆ సినిమాతో విశ్వనాథ్ అండ్ సన్స్ ను పోల్చుతూ నెట్టింట డిస్కస్ చేస్తున్నారు. అయితే విశ్వనాథ్ అండ్ సన్స్ లో సరోగసీ, బోన్ మ్యారో అవసరం వంటి ఎక్స్ ట్రా స్టోరీ ఎలిమెంట్స్ ఉండటంతో రెండు సినిమాల కథలు పూర్తిగా ఒకేలా ఉండవని చెప్పొచ్చు. ఏదేమైనా ఇప్పుడు థియేటర్ లో ప్రేక్షకులను మెప్పించిన కథే.. ఓటీటీలో మాత్రం రకరకాల అభిప్రాయాలకు కారణమైంది.

## మూడేళ్లు సెట్స్ పైనే.. ఈమధ్య మరీ ఎక్కువయ్యాయే!



విశ్వంభర మొదలై దాదాపు మూడేళ్లు అవుతోంది. 2023 నవంబర్‌లో షూటింగ్ మొదలుపెట్టిన ఈ సినిమాను మొదట 2025 సంక్రాంతికే తీసుకురావాలని ప్లాన్ చేశారు. కానీ గ్రాఫిక్స్ పనులు అనుకున్న సమయానికి పూర్తి కాకపోవడంతో ఆ డేట్ మిస్ అయింది. ఆ తర్వాత కూడా కొన్ని తేదీలు ప్రచారంలోకి వచ్చినా మేకర్స్ అధికారికంగా ఏదీ ఫిక్స్ చేయలేదు. ఇప్పుడు ఓటీటీ డీల్ కూడా క్లోజ్ అయినట్లు టాక్ వస్తోంది. దీంతో 2027 సంక్రాంతికి విశ్వంభరను తీసుకొచ్చే అవకాశం ఉందనే వార్తలు మళ్లీ మొదలయ్యాయి. ూశ్రీంశీ =ఘుఃు – ఎమోషన్ కోసం ఇన్ని సమస్యలా? ఈమధ్య ఎక్కువ కాలం షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్‌లోనే ఉన్న పెద్ద సినిమాలు మరికొన్ని ఉన్నాయి. పవన్ కల్యాణ్ హరిహర వీరమల్లు షూటింగ్ 2020లో మొదలైంది. కరోనా కారణంగా మొదట బ్రేక్ పడింది. ఆ తర్వాత పవన్ రాజకీయాలు, ఇతర సినిమాలు, దర్శకుడి మార్పు ఇలా ఒక్కో కారణంతో ఆలస్యం పెరుగుతూ వచ్చింది. మధ్యలో చాలాసార్లు రిలీజ్ డేట్లు కూడా ప్రకటించారు. చివరకు 2025 జూలైలో సినిమా థియేటర్లలోకి వచ్చింది. షూటింగ్ మొదలైనప్పటి నుంచి రిలీజ్ వరకు దాదాపు ఐదేళ్లు పట్టింది. రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ కూడా మూడేళ్లకు పైగానే సెట్స్ మీద ఉంది. 2021లో మొదలైన సినిమా 2025 జనవరిలో ప్రేక్షకుల ముందుకొచ్చింది. దర్శకుడు శంకర్ మరోవైపు ఇండియన్ 2 కూడా చేయడం వల్ల రెండు సినిమాల షూటింగ్స్ మధ్య గ్యాప్ వచ్చింది. భారీ పాటలు, వేర్వేరు లొకేషన్స్‌లో షెడ్యూల్స్ కూడా టైమ్ తీసుకున్నాయి. మధ్యలో రిలీజ్‌పై చాలా డేట్స్ వినిపించినా చివరకు 2025 సంక్రాంతికే సినిమా వచ్చింది. ఇండియన్ 2 పరిస్థితి ఇంకా ఎక్కువ కాలం సాగింది. 2019లో షూటింగ్ మొదలైంది. సెట్లో జరిగిన ప్రమాదం తర్వాత పెద్ద బ్రేక్ వచ్చింది. కరోనా కూడా మరోసారి షూటింగ్‌ను ఆపేసింది. కమల్ హాసన్ ఇతర పనులు, శంకర్ గేమ్ ఛేంజర్‌తో బిజీ కావడం వల్ల సినిమా మళ్లీ మొదలయ్యేందుకు కూడా సమయం పట్టింది. చివరకు 2024 జూలైలో రిలీజ్ చేశారు. మొదటి క్లాప్ నుంచి థియేటర్ వరకు ఐదేళ్లకు పైగా పట్టిన సినిమాగా ఇండియన్ 2 నిలిచింది. విశ్వంభర మాత్రం ఇప్పుడు షూటింగ్ వలన ఆగిన సినిమా కాదు. మేజర్ షూట్ పూర్తయిందనే టాక్ వచ్చింది. అసలు ఆలస్యం గ్రాఫిక్స్, పోస్ట్ ప్రొడక్షన్, బిజినెస్ దగ్గరే ఎక్కువగా కనిపిస్తోంది. చిరంజీవి మిగతా సినిమాలతో మరింత స్పీడ్ పెంచినా ఇది మాత్రం రావడం లేదు. అనిల్ రావిపూడి సినిమా పూర్తయి రిలీజ్ కూడా అయింది. బాబీతో కాకా షూటింగ్ కూడా జరుగుతోంది. కానీ అంతకంటే ముందే మొదలైన విశ్వంభర మాత్రం ఇంకా కొత్త రిలీజ్ పోస్టర్ కోసం ఎదురుచూస్తోంది. 2027 సంక్రాంతి నిజంగా విశ్వంభరకు ఫిక్స్ అయితే చిరంజీవి సినిమాల ప్లాన్‌లో మరో మార్పు రావచ్చు. బాబీ తెరకెక్కిస్తున్న కాకాను కూడా అదే పండగకు తీసుకురావాలని ముందుగా అనుకున్నారు. ఒకే హీరో నుంచి రెండు సినిమాలు ఒకేసారి రావడం సాధ్యం కాదు కాబట్టి వాటిలో ఒకటి వెనక్కి వెళ్లాల్సి ఉంటుంది.

GODAVARI BHAVISHATH

VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

# NBC News Helicopter Crashes in Los Angeles, Killing Three



LOS ANGELES: A local NBC news helicopter crashed in a Los Angeles neighborhood on Tuesday and burst into flames, killing at least three people while reporters were covering the nearby crash of an SUV and a city bus, officials said. Colleen Williams, an NBC4 Los Angeles anchor, confirmed during a live broadcast that the station's chopper went down just before 7 p.m. “We are going to take a couple of minutes to think about that, process it,” she said, her voice shaking with emotion. Moments later their coverage abruptly cut off.

The helicopter crashed near a storage building in the neighborhood of Chatsworth in the San Fernando Valley, as news crews were covering the bus crash that left at least two people dead and six others injured, according the Los Angeles Fire Department. At least one person killed in the helicopter crash was outside in the parking lot next to the commercial building, Capt. Branden Silverman, a spokesperson for the Los Angeles Fire Department, said during a news conference. It was unclear if the other two who were killed were on the ground or inside the aircraft.

One person was taken to the hospital, but their condition was not known. “We’re trying to determine how many patients were inside the helicopter,” said Silverman, who described the helicopter as “pretty well destroyed” and adding that officials would be sorting through the rubble to see how many victims were on board. At least four cars and two storage containers on the ground burned after the helicopter caught fire, which was quickly put out, according to officials. More than 50 firefighters responded to the helicopter crash, according to the fire department. About two hours before the crash, an SUV slammed into the middle of a city bus, killing at least two people and injuring six others. Photos and videos online showed half of the SUV lodged into the side of an MTA bus. NBCLA has confirmed the helicopter was NewsChopper4, which is operated by Angel City Air. The outlet said several TV news helicopters were reporting on the bush crash before the news chopper went down about a mile and a half (1.6 kilometers) from the bus collision.

Gov. Gavin Newsom thanked the emergency crews responding to both crashes and said in a post on X that “our hearts are with the victims and families.” The National Transportation Safety Board and the Federal Aviation Administration said it will be investigating the cause of the helicopter crash and would be sending one of its investigators on Wednesday.

# Lakshya Football Academy Beat Hyderabad Football Academy for Golden Cup



Hyderabad: Lakshya Football Academy emerged champions of the Hyderabad Golden Cup Women’s Football Tournament conducted by the Telangana Football Association at Jubilee Hills in Hyderabad. Lakshya proved too good for Hyderabad in the final, defeating them with a commanding 6-1 scoreline. Renuka scored twice, in the 12th & 29th minutes, Aruna struck in the 36th & 42nd, Poojitha got goals in the 5th & 21st minutes for the winners. Hyderabad’s only goal came from Ira, in the 16th minute of the game.

As many as eight teams paticipated in the two-day tournamnet that was played over the weekend which saw competitive football being dished out much to the delight of the spectators who had turned up for the matches. The result (final) Lakshya FA 6 (Renuka 12, 29, Aruna 36, 42, Poojitha 5, 21) bt Hyderabad FA 1 (Ira 16) Individual Awards Top Scorer: Poojitha (Lakshya Football Academy) — 12 Goals Best Goalkeeper: Bhagyamma (Lakshya Football Academy) Best Player: Wajhiya. Emerging Player: Ira (Hyderabad Football Academy) Promising Player: Jiys (BPHC)

# Howrah Ganesh Puja Pandal Features Modi Drinking Tea With Lord Ganesha




A Ganesh Puja theme in West Bengal's Howrah featuring Prime Minister Narendra Modi and Lord Ganesha drinking tea together has triggered a political controversy, with Trinamool Congress leader Arup Roy accusing recent BJP entrants of trying to "butter up" the party. The display shows Modi and Lord Ganesha seated together with cups of tea. The words "Hindu Rashtra" are written on the wall behind them, while a saffron-coloured map of India bearing an 'Om' at its centre and a saffron flag have also been placed at the pandal.

Puja organiser Khokon Kanra, a promoter by profession, said he had been organising the puja for a long time and that it was his personal puja. He said he presents a different theme every year and that this year's concept was also his own idea and had received a good response from visitors. "My intention is not to hurt any religion. Those saying that I have done this because I have recently joined the BJP are completely wrong," Kanra said.

"I have considered Prime Minister Narendra Modi as a symbol of the nation and Lord Ganesha as a symbol of religion, and prepared the theme accordingly," he added. Roy, however, criticised the display and called for action from the BJP's district and state leadership. "This should not be done. I do not know whether the BJP or the Prime Minister is aware of this or not, but the district and state BJP should take strict action against those who have done this," Roy said. Howrah district BJP secretary Om Prakash Singh said he was unaware of who had organised the event but did not see anything wrong with the theme. "Various kinds of pujas are organised in West Bengal, and different themes are seen during Durga Puja. I do not see anything wrong with this," Singh said. He also criticised Roy's remarks, saying, "I do not agree with what the current Trinamool president Arup Roy is saying. During his tenure, people had to approach the court to organise pujas." Singh said the district BJP would discuss the matter and take action if it felt such a step was necessary. The controversy has drawn attention to the increasingly prominent use of political and religious imagery in public festival themes in West Bengal.

# Houthi Strikes on Saudi Threaten Bab-el-Mandeb Navigation: India



New Delhi: India on Tuesday expressed serious concern over Houthi attacks on Saudi Arabia's civilian infrastructure and economic assets, cautioning that such strikes undermine regional stability and threaten freedom of navigation through the Bab-el-Mandeb strait. The remarks by External Affairs Ministry spokesperson Randhir Jaiswal came amid a sudden escalation in tensions in West Asia, especially after the Houthi strikes on Saudi Arabia.

Responding to questions on the situation in West Asia, Jaiswal said External Affairs Minister S Jaishankar discussed the latest developments during a meeting with Saudi Foreign Minister Prince Faisal bin Farhan Al Saud on the margins of the BRICS summit on Sunday. "The issue of the Houthis was also discussed. As you know, recently there was an attack on Saudi Arabia which we have condemned. We are also deeply concerned with the escalation in the situation in the Red Sea region," the spokesperson said.

"We have condemned the attack on the Saudi sovereign territory, including on civilian infrastructure and economic assets. I would say that such attacks undermine regional stability and threaten freedom of navigation through the Bab-el-Mandeb," he said. "These are obviously unacceptable to us; we hope there is early restoration of peace and stability in the region. Having said that, let me say that we continue to receive energy supplies from that part of the world," Jaiswal added.

The Iran-backed Houthi militant group had attacked Saudi Arabia's East-West oil pipeline, which is considered very crucial for the supply of crude oil. Ever since the conflict involving Iran disrupted shipping through the Strait of Hormuz, the East-West pipeline has served as a critical bypass for Saudi Arabia's oil exports. The Houthi attacks have also triggered concerns over the safety of the Bab-el-Mandeb shipping lane.

The Bab-el-Mandeb is one of the world's most critical maritime chokepoints, located between the Horn of Africa and the Arabian Peninsula. It connects the Red Sea to the Gulf of Aden and the Arabian Sea. India last week condemned the latest wave of attacks on Saudi oil installations. The attacks on Saudi oil facilities came amid the US ramping up its economic sanctions against Iran. The Houthis have been majorly operating from Yemen.

# Himalayas Near Tipping Point, Millions of Livelihoods at Risk: Report



Hong Kong: The Himalayas are approaching a tipping point as glaciers melt faster than a decade ago, ?threatening water security as the region approaches "peak water" by mid-century, ?according to a study released this month. The findings come after the collapse of a Himalayan glacier in late August along the Nepal-Tibet border, which caused cascading landslides and ?flash floods in the valleys below. At least 1,300 people have ?been confirmed dead and more than 5,300 are missing across ?Nepal and China's Tibet region. As glaciers retreat, they are leaving behind ?unstable glacial lakes held back by little more than loose rock and ?ice, above valleys where millions of people live, the study found. The study was produced by Systemiq, a sustainability advisory firm, together with the Integrated Mountain Initiative, the International ?Centre for Integrated Mountain Development, and India's G.B. Pant National Institute ?of Himalayan Environment.

Himalayan glacier mass loss had accelerated in recent decades, while only 21 ?glaciers ?were currently monitored on the ground out of an estimated 40,000 glaciers across the Hindu Kush-Himalaya region, a vast mountain system spanning eight countries from Afghanistan to Myanmar, the study found. Close to 200 glacial lakes in ?India had been identified ?as high ?risk, with 56 classified as "very high risk", leaving millions exposed downstream.

As the region neared "peak water", the point when ?river flows stop rising and start declining, it would ?have profound ?implications for water security. As the Himalayas underpinned more than 20% of India's GDP, the region made up a key piece of the country's national ?economic ?infrastructure, upon which hundreds of millions of ?people depended. Though making up around 18% of India's land, the Himalayan region accounted for roughly 35% ?of the country's natural disasters.

# Yash’s Toxic Stumble Worries Telugu Stars? Director Weighs In



As Preferred Source A Tollywood director believes the underwhelming box-office performance of Kannada star Yash’s Toxic could force several Telugu stars to rethink how they promote their upcoming action films. According to the director, the action-heavy positioning of Toxic may have created expectations that the film ultimately failed to meet. “The action sequences in Toxic didn’t impress the audience as much as expected, and the film failed to connect at the box office,” he says. “It has sent shivers down the spine of Telugu stars, who are now being forced to rethink their promotional strategies.”

He points to Nani’s approach to The Paradise as an example. While the film is expected to have substantial action, Nani has repeatedly emphasized that the story is fundamentally an emotional drama centred on the relationship between a mother and her son, with action serving as an additional element. “That clearly shows a new promotional idea,” the director adds. There is little doubt that Yash built a larger-than-life image through the KGF franchise, with his swagger, intensity and action persona making him a major star beyond Kannada cinema. His image was also well received by Telugu audiences. However, the director feels that the expectations created by that image may have worked against Toxic.“They reportedly opened strongly in the Telugu states, but the audience was disappointed as the action did not deliver the emotional or storytelling impact they expected. The forced action, despite being well choreographed, and the lack of a strong connection with the story affected the film’s run,” he says. The director believes other young Telugu heroes, including Vijay Deverakonda, Nikhil Siddhartha and Naga Chaitanya, may also need to reconsider how they market their upcoming action-oriented films such as Ranabaali, Swayambhu and Vrushakarma. “Instead of selling these films purely as big action spectacles, the promotional campaigns should communicate what the core emotion and story are. Telugu audiences want a strong reason behind the action. If the story and logic connect with them, the action automatically becomes more impactful. So, filmmakers should think about this carefully,” he concludes.

## జగ్గంపేటలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో 'వెన్నుపోటు ప్రభుత్వం.. వెన్నుపోటు పాలనపై పోరు'



జగ్గంపేట, సెప్టెంబర్ 16: జగ్గంపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "వెన్నుపోటు ప్రభుత్వం.. వెన్నుపోటు పాలనపై పోరు" కార్యక్రమాన్ని బుధవారం జగ్గంపేటలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. పార్టీ నాయకులు, యువజన నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి తోట నరసింహం మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. హామీల అమలుపై ప్రజల్లో ఆవేదన, అసంతృప్తి నెలకొన్నాయని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని తోట నరసింహం విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. చంద్రబాబు నాయుడిపై గతంలో ఉన్న "వెన్నుపోటు" రాజకీయాల ప్రస్తావనను ప్రస్తావిస్తూ ఆయన విమర్శలు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ విధానాలను వివరిస్తాయని తోట నరసింహం తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సర్పంచ్ తదితర స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున అభ్యర్థులను బరిలోకి దింపుతామని చెప్పారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు తోట శ్రీరాంజి, ఓమ్ని రఘురాం, రావుల గణేష్ రాజా, కరుటూరి వీర్రాజు, చలగల దొరబాబు, గొల్ల ఏడుకొండలు, నియోజకవర్గ, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి ఏడు గంటల తర్వాత పొరపాటున కూడా కొన్ని తినకండి, నిద్ర పట్టకపోగా గుండె, లివర్ ప్రాబ్లమ్స్ వస్తాయి



రాత్రి డిన్నర్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. రాత్రి ఏది పడితే అది తినడం వల్ల ఆరోగ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉంది. రాత్రి ఏడు గంటల తర్వాత కొన్ని ఆహారాలు ఎట్టి పరిస్థితుల్లో తినకూడదని నిపుణులు అంటున్నారు. ఆ ఫుడ్స్ లిస్ట్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

రాత్రి ఏడు గంటల తర్వాత పొరపాటున కూడా కొన్ని తినకండి, నిద్ర పట్టకపోగా గుండె, లివర్ ప్రాబ్లమ్స్ వస్తాయి

హెల్త్ ఈజ్ వెల్త్ అంటారు. ఆరోగ్యంగా ఉంటేనే మనం సరిగ్గా పనిచేయగలం. లేదంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక, ఆరోగ్యం విషయంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం. ఇక, రాత్రి భోజనం అనేది చాలా కీలకమైంది. అయితే, మనలో చాలా మంది ఇష్టపడేది డిన్నర్‌నే. రాత్రిపూట భోజనంలో ఏది పడితే అది తింటుంటారు. రెసారెంట్లలో ఎక్కువగా తినేది రాత్రిపూటే. ఈ రాత్రిపూట భోజనంలో బిర్యానీలు, మసాలా కర్రీలు, స్నాక్స్ ఇలా చెప్పుకుంటే పోతే చాంతడంత లిస్ట్ ఉంది. రాత్రి 7 గంటల తర్వాత ఆలస్యంగా భోజనం చేస్తే, జీర్ణ సమస్యలు, కడుపులో చికాకు, అధిక రక్తపోటు మొదలైన వాటికి కారణమవుతుంది. ఆయుర్వేదం ప్రకారం, త్వరగా రాత్రి భోజనం చేయడం వల్ల మంచి నిద్ర వస్తుంది. ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎవరికైనా సాయంత్రం 7 గంటల తర్వాత ఆకలిగా అనిపిస్తే, కిచ్డి వంటి తేలికపాటి ఆహారాలు లేదా రెండు ఖర్జూరాలు లేదా కొన్ని బాదంపప్పులతో ఒక గ్లాసు పాలు తీసుకోవచ్చు. కానీ, కొన్ని ఆహారాల్ని ఎట్టి పరిస్థితుల్లో తినకూడదు. ఆ ఫుడ్స్ తింటే ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేసినట్టే అని నిపుణులు అంటున్నారు. ఆ ఫుడ్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

ఇక, చాలా మంది రాత్రిపూట ఎక్కువగా తినేది బిర్యానీ. చికెన్, మటన్, ఫిష్, రొయ్యల ఇలా రకరకాల బిర్యానీలు తింటుంటారు. అయితే, రాత్రి ఏడు గంటల తర్వాత మటన్ బిర్యానీ తినకూడదని నిపుణులు అంటున్నారు. మటన్ బిర్యానీలు కేలరీలు, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. చాలా మంది రాత్రి బిర్యానీ తినేటప్పుడు కేలరీలు, కొవ్వు పదార్థాల్ని పట్టించుకోరు. అయితే, రాత్రి పూట ఏడు తర్వాత మటన్ బిర్యానీ తినడం వల్ల నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక, చిన్న మొత్తంలో మటన్ బిర్యానీ 500 – 700 కేలరీలకు సమానం. ఇంతమొత్తంలో కేలరీలు తీసుకోవడం వల్ల బరువు పెరిగే ప్రమాదముంది. భారతదేశంలో స్పైసీగా ఉండే ఆహారాలకు కొదవేమీ లేదు. చాలా మంది కారంగా, ఘాటుగా ఉండే ఆహారాల్నే ఇష్టపడతారు. స్పైసీ చికెన్ కర్రీ, మటన్ కర్రీ, కొల్హాపురీ చికెన్ వంటివి తింటుంటారు. వీటిని నాన్, పరాఠా, అన్నం, బ్రెడ్‌తో తింటుంటారు. కానీ, రాత్రి ఏడు గంటల తర్వాత ఇలాంటి స్పైసీ వంటకాలు తినడం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని తినడం వల్ల గుండెల్లో తీవ్రమైన మంట వస్తుంది. అంతేకాదు ఈ వంటకాల్ని నూనె, నెయ్యితో తయారు చేస్తారు. ఇది గుండె సంబంధిత సమస్యల్ని కలిగిస్తుంది. అందుకే వీటికి దూరంగా ఉండండి. సాయంత్రం 7 గంటల తర్వాత స్వీట్లు తినడం పూర్తిగా మానేయండి. ఎందుకంటే వీటిని తినడం వల్ల శరీరం నిద్రపోయే విధానానికి ఆటంకం కలుగుతుంది. అయితే, మనలో చాలా మందికి రాత్రి తిన్న తర్వాత స్వీట్లు తినే అలవాటు ఉంది. అయితే, ఈ అలవాటు వల్ల మీరు నిద్రకు ఆటంకం కలుసుదుంతి. అంతేకాకుండా మీకు ఎక్కువ తినాలనే కోరిక కలుగుతుంది. రాత్రి భోజనం తర్వాత స్వీట్లు తినడం వల్ల ఆహారం జీర్ణం కావడానికి సాయపడుతుందని చాలా మంది నమ్ముతారు. అయితే, దీనికి విరుద్ధంగా మీరు రాత్రంతా మేల్కొనే అవకాశం ఉంది.

## డ్రైఫ్రూట్స్, నట్స్ ఆరోగ్యానికి మంచివే



డ్రైఫ్రూట్స్, నట్స్ పోషకాలతో నిండి ఉంటాయి. అందుకే, వీటిని మన డైట్‌లో చేర్చుకోవడం మంచిది. ఇవి రుచిగా ఉండడమే కాదు. అవసరమైన ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్స్‌తో కూడా నిండి ఉంటాయి. మనకి ఎన్నో రకాల డ్రైఫ్రూట్స్, నట్స్ దొరుకుతాయి. ఇవన్నింటినీ తినలేం. కాబట్టి, అసలు ఏ నట్ తింటే ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయో తెలుసుకోవడం చాలా ముఖ్యం. నిజానికీ హెల్దీ డ్రైఫ్రూట్‌ని సహజంగానే ఆరబెడతారు. వాటి పోషకాలు కాపాడి షెల్ఫ్ లైఫ్‌ని పొడిగించేందుకు ఎండుద్రాక్ష వంటి వాటిని డీహైడ్రేట్ చేసి డ్రైఫ్రూట్స్ అని బాదం వంటి వాటిని నట్స్‌గా చెబుతారు. వీటన్నింటిలో కూడా ఫైబర్, ప్రోటీన్స్, హెల్దీ ఫ్యాట్స్ ఉంటాయి. అయితే, అన్ని డ్రైఫ్రూట్స్ నట్స్ తినడం కష్టమే కాబట్టి ఏది తింటే హెల్త్‌కి మంచిదో తెలుసుకుందాం.

ఏ ఫుడ్‌కి అదే ప్రత్యేకం అన్నట్లు.. ఏ డ్రైఫ్రూట్, నట్‌కి అదే ప్రత్యేకం ఒక్కో పదార్థంలో ఒక్కో గుణం ఎక్కువగా ఉంటుంది. ప్రతీ ఒక్కటి కూడా సొంత ప్రయోజనాలని కలిగి ఉంటుంది. మన అవసరాలని బట్టి వాటిని తీసుకోవాలి. వాటి ప్రత్యేకతని బట్టే మార్కెట్లో వాటి డిమాండ్ ఉంటుంది. సరఫరా ఉంటుంది.

ఇవి బాడీకి తినగానే ఎనర్జీని అందిస్తాయి. అందుకే, చాలా మంది ఉపవాసం ఉన్న సమయంలో వీటిని తింటారు. ఇందులోని కాల్షియం, ఐరన్‌లు శరీరానికి మేలు చేస్తాయి. ముఖ్యంగా, పొటాషియం, మెగ్నీషియం గుండె ఆరోగ్యాన్ని కాపాడి హైబీపిని కంట్రోల్ చేస్తాయి. అంతేకాకుండా కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. ఈ పండ్లలోని పీచు పదార్థం జీర్ణక్రియని మెరుగ్గా చేస్తాయి.

ఎండుద్రాక్ష కూడా బాడీకి ఎనర్జీని అందించి ఐరన్ సమస్యని దూరం చేస్తాయి. ఎండుద్రాక్షలో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గించి జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది. అంతేకాకుండా, ఇందులోని పొటాషియం రక్తపోటుని కంట్రోల్ చేసి, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎండుద్రాక్ష ఐరన్‌కి మంచి మూలం అని చెప్పొచ్చు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ ఇమ్యూనిటీని పెంచి వ్యాధులు రాకుండా చేస్తాయి. ఎండుద్రాక్షలోని కాల్షియం ఎముకల్ని బలంగా చేస్తాయి. వీటిలోని విటమిన్ ఎ, యాంటీ ఆక్సిడెంట్స్ కంటి ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఎండుద్రాక్షలోని యాంటీ మైక్రోబయల్ గుణాలు నోటి ఆరోగ్యాన్ని కూడా కాపాడతాయి.

అంజీర్ పండ్లు మరో సూపర్ ఫుడ్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా తీనిని తినడం వల్ల మలబద్ధకం తగ్గుతుంది. ఇందులోని ఐరన్, ఫైబర్ మనకి చాలా హెల్ప్ చేస్తుంది. జీర్ణ సమస్యల్ని తగ్గించి ఎముకల్ని బలంగా చేస్తుంది. ఇందులో లో కేలరీలు హై ఫైబర్ ఉండడంతో బరువు తగ్గడానికి బెస్ట్‌గా పనిచేస్తుంది. ముందుగా చెప్పుకున్నట్లు ఇందులోని ఐరన్ రక్తహీనతని దూరం చేస్తుంది. అంతేకాకుండా, పొటాషియం, ఇతర ఖనిజాలకి మంచి మూలం. రక్తపోటుని కంట్రోల్ చేయడంలో హెల్ప్ చేస్తుంది. ఇందులో సహజ చక్కెరలు శక్తిని అందిస్తాయి.

## అల్లరి చేస్తే హాస్టల్‌లో వేస్తామని పిల్లల్నే బెదిరిస్తున్నారా,



పిల్లలు అన్నాక అల్లరి చేయకుండా ఉంటారా. కానీ అది మరీ మితిమీరితేనే ఇబ్బందికరంగా ఉంటుంది. రోజూ వాళ్ల అల్లరిని భరించలేక తల్లిదండ్రులు చిరాకు పడుతుంటారు. ఆ చికాకులోనే కొన్ని మాటలు అంటారు. పిల్లలు ఉన్న అందరి ఇళ్లలో కామన్ గా వినిపించే మాట ఒకటి ఉంటుంది. అల్లరి చేస్తే హాస్టల్ లో పడేస్తానని బెదిరిస్తారు. అక్కడ తిడుతూ, కొడుతూ చదివిస్తారని వారిస్తారు. అలా వాళ్లు అల్లరి చేసిన ప్రతిసారీ అవే మాటలు రిపీట్ చేస్తారు. ఈ మాటలు విన్న ప్రతిసారీ పిల్లలు ఇంకాస్త మొండిగా మారిపోతారు. అంతే కాదు. వాళ్లలో అభద్రతా భావం పెరిగిపోతుంది. ఇలా పదేపదే హాస్టల్ గురించి ప్రస్తావిస్తూ బెదిరించడం వల్ల పిల్లల భవిష్యత్ పై ప్రభావం పడుతుందని చెబుతున్నారు పేరెంటింగ్ ఎక్స్ పర్ట్ సాదనా. వాళ్ల ప్రవర్తనలోనూ మార్పులు వచ్చే అవకాశం ఉందని వివరిస్తున్నారు. ఆమె ఇంకా ఏం చెప్పారో తెలుసుకుందాం.

పిల్లలు అల్లరి చేయడం కామన్. కానీ..ఆ సమయంలో తల్లిదండ్రులు ఎలా రియాక్ట్ అవుతున్నారు అనే దాన్ని బట్టి వాళ్ల అల్లరి తగ్గుతుందా పెరుగుతుందా అన్నది ఆధారపడి ఉంటుంది. చాలా మంది పిల్లలు మరీ మొండిగా ఉంటారు. పట్టు పట్టారంటే అసలు వదలరు. ఏది కావాలంటే అది కావాల్సిందే అని మొండికేస్తారు. కొన్ని సార్లు తల్లిదండ్రులను తిట్టడం, చేయి చేసుకోవడం లాంటివి కూడా చేస్తుంటారు. ఆ సమయంలో కోపం రావడం సహజం. కానీ.. తల్లిదండ్రులు కూడా అదే విధంగా కొట్టడం, తిట్టడం చేస్తూ పోతే క్రమంగా ఇద్దరి మధ్య దూరం పెరగడం తప్ప ఇంకేమీ జరగదు. పిల్లల్లో అలా మార్పు రానే రాదు. అందుకే బెదిరించాల్సిన టైమ్ లో బెదిరించినప్పటికీ ఎలాంటి మాటలు వాడుతున్నాం అనేది గమనించుకోవాలి. ఈ మాట చాలా ఇళ్లలో వినిపించేదే. పిల్లలు కాస్తంత అల్లరి చేయగానే వెంటనే హాస్టల్ లో వేస్తానని బెదిరిస్తారు తల్లిదండ్రులు. నిజానికి ఇది చాలా చిన్న మాటలా అనిపించినా అది చూపించే ప్రభావం మాత్రం తీవ్రంగా ఉంటుందని చెబుతున్నారు పేరెంటింగ్ ఎక్స్ పర్ట్ సాదనా. నిజానికి ఇలా తిట్టినప్పుడు రెండు రకాలుగా పిల్లలపై ఎఫెక్ట్ పడే అవకాశం ఉంటుందని వివరించారు. అందులో మొదటిది ఏంటంటే.. నిజంగానే మీరు పిల్లల అల్లరి భరించలేక హాస్టల్ కి పంపించారనే అనుకుందాం. ఆ సమయంలో పిల్లలు మానసికంగా చాలా కుంగిపోతారు. మామూలుగా అయితే హాస్టల్ కి పంపితే సరైన విధంగా చదువుకుంటారు,డిసిప్లేన్ అలవాటవుతుందని అనుకుంటారు. కానీ పిల్లలు మాత్రం దీన్ని ఓ పనిష్మెంట్ గా తీసుకుంటారు. అందుకు కారణమేంటో కూడా వివరించారు సాదనా.

## నూడుల్స్ అంటే ఇష్టమా, రెగ్యులర్‌గా తింటారా, అయితే కొన్ని జబ్బులు గ్యారెంటీ

నూడుల్స్ అంటే ఇష్టమా, రెగ్యులర్‌గా తింటారా, అయితే కొన్ని జబ్బులు గ్యారెంటీ బయట వర్షం పడుతుంటే ఏదైనా వేడి వేడిగా తినాలనిపిస్తుంది. పకోడీలు, బజ్జీలు వేయాలంటే అదో పెద్ద ప్రాసెస్. చాలా సేపు కష్టపడాలి. అలా కాకుండా నిముషాల్లోనే ఏదైనా తయారైపోతే బాగుంటుంది. ఇలా అనుకునే వాళ్లకు ఫస్ట్ ఆప్షన్ గా ఉంటున్నాయి నూడుల్స్. కాసేపట్లోనే ఇవి తయారైపోతాయి. ఏముంది. నీళ్లు పోయడం అందులో నూడుల్స్ వేయడం మసాలా పౌడర్ కలపడం. ఇంతకు మించి ఏ శ్రమ పడాల్సిన అవసరం లేదు. అలా నిముషాల్లోనే తయారైన నూడుల్స్ ని లొట్టలేస్తూ తినేస్తారు. ఇదంతా సౌకర్యంగానే అనిపిస్తుంది. కానీ..ఈ నూడుల్స్ తోనే ఎన్నో అనారోగ్యాలు వస్తాయని వారిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా ఇన్ స్టంట్ నూడుల్స్ రెగ్యులర్ గా తినడం వల్ల సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. మరి నూడుల్స్ వల్ల ఎలాంటి జబ్బులు వస్తాయో వివరంగా తెలుసుకుందాం.

నూడుల్స్ ని నిముషాల్లోనే తయారు చేసుకోవచ్చు. అదే విధంగా అనారోగ్యాలనూ అంతే వేగంగా తెచ్చుకోవచ్చు. ఇది చెప్పడానికి కాస్త అతిశయోక్తిలా అనిపిస్తుంది కానీ..ఇన్ స్టంట్ నూడుల్స్ తో ఎన్నో ఇబ్బందులు వస్తాయని హెల్త్ ఎక్స్ పర్ట్స్ చెబుతున్నారు. తక్కువ ధరలో రుచికరమైన ఆహారం దొరుకుతోందని అందరూ అనుకున్నప్పటికీ వీటిని రెగ్యులర్ గా తినడం అంటే అనారోగ్యాలను కొని తెచ్చుకోవడమే అని అర్థం చేసుకోవాలి. నిజానికి చాలా మందికి ఈ స్నాక్ చాలా ఇష్టం. సూపీగా చేసుకుని లొట్టలేసుకుని మరీ తినేస్తుంటారు. ఇక అందులో ఆనియన్స్, టమాట, ఎగ్స్ వేసుకుని కూడా తింటారు. ఎలా తిన్నా సరే. టేస్టీగానే ఉంటాయి నూడుల్స్. అయితే..ఎప్పుడో ఓ సారి ఆకలివేసినప్పుడు అంటే పరవాలేదు. కానీ మరీ రెగ్యులర్ గా దీన్ని డైట్ లో చేర్చుకుంటే మాత్రం ఇప్పుడు చెప్పే వ్యాధులన్నీ క్యూ కడతాయి. ఎప్పుడైనా గమనించారా. ఇన్ స్టంట్ నూడుల్స్ కాస్త ఉప్పగా ఉంటాయి. అంటే..వాటితో వచ్చే చాట్ ప్యాకెట్స్ కలిపితే కాస్త ఉప్పగా అనిపిస్తుంది. అయినా అది రుచికరంగానే ఉందని తినేస్తుంటారు. అయితే..రోజు మొత్తంలో ఎంత ఉప్పు తినాలి అనే లెక్క ఉంటుంది. ఎంత సోడియం అయితే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది అనేది లెక్క ప్రకారం చూడాలి. అలా చూస్తే మాత్రం ఓ ప్యాక్ ఇన్ స్టంట్ నూడుల్స్ తో ఎక్కువ మొత్తంలో సోడియం శరీరంలోకి వెళ్తుంది. ఒక్కసారి సోడియం పెరిగిందంటే రక్త నాళాల్లో అది పేరుకుపోతుంది. ఈ కారణంగా రక్త సరఫరాకి అంతరాయం కలుగుతుంది. ఇదే బ్లడ్ ప్రెజర్ కి దారి తీస్తుంది. అంటే..రెగ్యులర్ గా నూడుల్స్ తింటే బీపీ పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నమాట.

మీరు ఇంత రుచిగా ఉన్నాయని లొట్టలేసుకుని తినే నూడుల్స్ లో ఎలాంటి పోషకాలు ఉండవు. ఈ విషయాన్ని తప్పనిసరిగా గుర్తుంచుకోవాలి. ఎలాంటి న్యూట్రియెంట్స్ లేని ఫుడ్ తీసుకుంటున్నారంటే దాని వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదని అర్థం. కేవలం టేస్ట్ బడ్స్ ని యాక్టివేట్ చేయడానికి, కడుపు నింపుకోడానికి మాత్రమే తింటున్నారని గమనించాలి. పైగా నూడుల్స్ లో కేలరీలు అధికంగా ఉంటాయి. ప్రొటీన్, విటమిన్స్, మినరల్స్ మాత్రం ఉండనే ఉండవు. నూడుల్స్ వల్ల కడుపు నిండుతుంది తప్ప మీకు ఎనర్జీ అయితే రాదు. చాలా



బ్రాండ్స్ నూడుల్స్ తయారీలో మోనోసోడియం గ్లూటామేట్ వాడుతుంటాయి. దీన్నే %మీా+% అంటారు. ఎక్కువ కాలం పాటు నిల్వ ఉంచేందుకు కలిపే పదార్థం ఇది. అయితే..ఇది తక్కువ మోతాదులో ఉంటే పరవాలేదు. మరీ ఎక్కువైతే మాత్రం అనారోగ్యాలు వెంటాడతాయి.

ఇందాకే చెప్పుకున్నట్టుగా నూడుల్స్ వల్ల కడుపు నిండుతుంది తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదు. పోనీ అలా కడుపు నింపి ఎలాంటి హాని చేయకుండా ఉంటుందా అంటే అదీ లేదు. జీర్ణ సమస్యలను పెంచుతాయి. అందుకు ప్రధాన కారణం ఇందులో ఫైబర్ చాలా తక్కువగా ఉండడం. ఎప్పుడో ఓసారి తింటే పరవాలేదు. కానీ రెగ్యులర్ గా తింటే మాత్రం గట్ హెల్త్ పాడవడంతోపాటు మలబద్ధకం వస్తుంది. మలబద్ధకం వచ్చిందంటే చాలా ఇబ్బందులు వస్తాయి. ఆహారం సరిగ్గా జీర్ణం కాక తరచూ గ్యాస్ వస్తుంది. ఇది మరింత చికాకు పెడుతుంది. కొన్ని సార్లు నూడుల్స్ పడకపోతే వాంతులు, విరేచనాలు అయ్యే ప్రమాదం కూడా ఉంటుంది. అందుకే..గట్ హెల్త్ బాగుండాలంటే వీలైనంత వరకూ నూడుల్స్ తినకుండా ఉండడమే మంచిది.

నూడుల్స్ లో రిఫైన్డ్ కార్బొహైడ్రేట్స్ అధికంగా ఉంటాయి. వీటి వల్ల షుగర్ లెవెల్స్ చాలా వేగంగా పెరిగే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ వచ్చే ముప్పుని పెంచుతాయి నూడుల్స్. ఇక ఇందులో కలిపే హానికర రసాయనాలు హాని చేస్తాయి. ప్లాస్టిక్ కప్పులలో వచ్చే నూడుల్స్ లో నీరు పోసినప్పుడు ఆ ప్లాస్టిక్ కణాలు అందులో కలిసే అవకాశం ఉంటుంది. అందుకే నూడుల్స్

# వృత్తి నైపుణ్యాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## మంత్రి వాసంశెట్టి సుభాష్



కాజులూరు: (జి ఎస్ బి వార్త) సెప్టెంబర్ 16 : మహిళల ఆర్థిక సాధికారతకు స్వయం ఉపాధి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో సలాది పుష్పవతి ఆధ్వర్యంలో నిర్వహించిన అగరబత్తుల తయారీ స్వయం ఉపాధి శిక్షణ తరగతులను ఆయన సందర్శించి మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామీణ మహిళలు కుటుంబ ఆదాయాన్ని పెంచుకునేందుకు వృత్తి నైపుణ్య శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అగరబత్తుల తయారీ వంటి కుటీర పరిశ్రమల ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందడంతో పాటు మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శిక్షణతో పాటు మార్కెటింగ్, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాల అనుసంధానంలో కూడా అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.మహిళలు అందిస్తున్న ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు సంబంధిత శాఖలు, బ్యాంకులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు వచ్చి ఆర్థికంగా బలపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి,జయ యూనియన్ బ్యాంక్ డైరెక్టర్ జయ సత్యవేణి, యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు, డీఆర్డీఏ అధికారులు, శిక్షకులు శంకర్, చైతన్య, ఏఎంసి వైస్ చైర్మన్ దడాల నాగేశ్వరి నాగార్జున, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చంద్రు వీర్రాజు చౌదరి, తాడి రామారెడ్డి, అంగర కృష్ణ, అంగర్ శ్రీనివాస్ కోట తాతబ్బాయి, తోట కృష్ణ, నక్క శ్రీను, పలివెల రాజు, లకాని కృష్ణ చైతన్య, బోండా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వీ ఆర్ ఏ లు సమస్యలు పరిష్కరించాలంటూ.. ధర్నా



కాజులూరు( జి ఎస్ బి వార్త) సిస్టంబర్ 16 సెప్టెంబర్ 16 : తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ మండల కేంద్రమైన కాజులూరు తాసిల్దార్ ఆఫీస్ వద్ద వీఆర్ఏలు ధర్నా చేపట్టారు ఏపీ వీఆరఏ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి.ఎ=ూ జీూజజోషభట్ల సత్యనారాయణ భవన్గొల్లపూడి విజయవాడ సెల్ : 9959371440 వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 16-09-2026 నుండి సహాయ నిరాకర ణ ఉద్యమ (సమ్మె) పోరాటండిమాండ్స్:1. వి.ఆర్.ఎ.లందరికి తెలంగాణా తరహాలో పేస్కేల్ అమల చేయాలి 2. నామినీలుగా పనిచేస్తున్న అందరిని ఒన్టైన్ సెటిల్మెంట్ వి.ఆర్.ఎ.లుగా నియమించాలి. 3. అర్హులు అయిన వి.ఆర్.ఎ.లకు 70 శాతంప్రమోషన్స్కల్పించాలి. 4.మరణించిన వి.అర్.ఎ. కుటుంబాలలో వయసుతో నిమిత్తం లేకుండాఆ కుటుంబాలలో ఉద్యోగంకల్పించాలి నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో మండల వీఆర్ఏలు పాల్గొన్నారు

# శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో స్వర్గీయ బొజ్జ తారకం 10వ వర్ధంతి సభ

## పిట్టా వరప్రసాద్‌కు ఘన సన్మానం




తిరుపతి సెప్టెంబర్ 16:(జిఎస్ బి వార్త) : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సెనేట్ హాల్లో 'దళిత ఉద్యమ శిఖరం, బహుముఖ ప్రజ్ఞాశాలి' స్వర్గీయ బొజ్జ తారకం గారి 10వ వర్ధంతిని పురస్కరించుకుని ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు మరియు జాతీయ కార్యదర్శి పిట్టా వరప్రసాద్‌ను నిర్వాహకులు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను (మెమొంటో) అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పిట్టా వరప్రసాద్ మాట్లాడుతూ: సమాజంలో అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం, దళిత బహుజన ఉద్యమాల బలోపేతం కోసం బొజ్జ తారకం గారు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనలో బొజ్జ తారకం గారి ఆలోచనా విధానాన్ని, పోరాట స్ఫూర్తిని నేటి తరం ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పార్టీ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షుడు పి అంజయ్య అధ్యక్షత వహించగా సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు గారు ముఖ్యఅతిథిగా, ప్రొఫెసర్ కోయ కోటేశ్వరరావు,పలువురు ప్రముఖులు, ప్రజాసంఘాల నేతలు మరియు విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పుట్టినరోజు సందర్భంగా ఆలయంలో "ఆశీర్వాద దీపం" వేడుకలు..

కోరుకొండ సెప్టెంబర్ 16 (జి ఎస్ బి వార్త) : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని, కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బిజెపి మండల అధ్యక్షుడు అడపా సుధీర్ ఆధ్వర్యంలో "ఆశీర్వాద దీపం వెలిగిద్దాం" కార్యక్రమాన్ని బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా అడపా సుధీర్ కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో సుదీర్ఘ కాలం దేశసేవలో కొనసాగాలని, దేశం మరింత పురోగతి సాధించాలని స్వామివారిని ప్రార్థిస్తూ దీపాలు వెలిగించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అనేకమైనటువంటి చట్టాలు అభివృద్ధికి ఆటంకంగా ఉన్న వాటిని తొలగించి భారతదేశ అభివృద్ధికి మార్గము సుగమం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఏపీ ఆర్ చౌదరి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు తగరంపూడి గణపతి, నీలపాల వెంకన్న, జిల్లా జాయింట్ సెక్రెటరీ మద్దిపాటి రజిని, జిల్లా ప్రచార కార్యదర్శి పచారి నరసింహమూర్తి,మండల ఓబీసీ అధ్యక్షుడు ఇల్లపు శివప్రసాద్, అడివి రాజు చొంగ సత్యనారాయణ తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా

## రూ 5 లక్షల ఇన్సూరెన్స్ చెక్ ను అందజేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



రావులపాలెం,సెప్టెంబర్ 16, : తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు కొత్తపేట మండలం చిన్నగూల్లపాలెం గ్రామానికి చెందిన దివంగత వాసంశెట్టి వెంకన్న కుటుంబాన్ని బుధవారం ఆయన పరామర్శించి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం ద్వారా మంజూరైన రూ 5 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే ఒక కుటుంబమని వారిలో ఎవరికి ఆపద కలిగిన ఆదుకోవడానికి పార్టీ అధిష్టానం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందన్నారు యువ నాయకులు మంత్రి నారా లోకేష్ దూర దృష్టితో కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన వేలాది మంది కార్యకర్తల కుటుంబానికి అండగా నిలుస్తున్నారని వ్యాఖ్యానించారు వాసంశెట్టి వెంకన్న మృతి పార్టీకి తీరనిలోటని భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# రావులపాలెం లో ఆరుగురు విశిష్ట వ్యక్తులకు సత్కారం.

## శోభిత్ వర్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చల్లగాలి.



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 16, : శోభిత వర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ముగ్గురు ప్రఖ్యాత కళాకారులు ముగ్గురు సంఘ సేవకులను ఘనంగా సత్కరించనున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చల్లగాలి శ్రీనివాస్ వర్మ తెలిపారు తన కుమారుడు దివంగత శోభిత వర్మ పేరిట చారిటబుల్ ట్రస్ట్ నెలకొల్పి గడచిన 17 నెలలుగా రాష్ట్రంలోని సుప్రసిద్ధులైన కళాకారులను సంఘ సేవకులను సత్కరిస్తున్నట్లు డాక్టర్ వర్మ తెలిపారు ఆ మేరకు ఈనెల 18 వ తేదీన రాజమహేంద్రవరంలోని జ్ఞాన సరస్వతి ఘాట్ వద్ద ఈనెల 18వ తేదీన కాగితాల కృష్ణ కాకుమాను శ్రీనివాసరావు సాయి మాధవి డ్రిల్ న్యూస్ క్రాంతి బీట్ బాక్స్ ఉపేంద్ర మాకుర రజితలను ఘనంగా సత్కరించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమాండింగ్ ఎస్పీ కొండ నరసింహారావు శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ కుమార్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ సాంబేలు శాంతి బాయి మహిళా ప్రొటెక్షన్ సెల్ ఆల్ ఇండియా చైర్మన్ గోటికల శిరీష రాణి పాల్గొంటారన్నారు ఈ కార్యక్రమానికి కళాపోషకులు కళాకారులు కళాభిమానులు వచ్చి జయప్రదం చేయాలని ప్రముఖ ఇంద్రజాలికులు డాక్టర్ కళ్యాణి శ్రీనివాస్ వర్మలు తెలిపారు

# కాకినాడ జిల్లా లో కేబుల్ న్యూస్ చానళ్ల కేంద్రాల్లో అక్రిడిటేషన్ కమిటీ తనిఖీలు




కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కాకినాడ జిల్లాలోని వివిధ కేబుల్ న్యూస్ చానళ్ల నిర్వహణ, ప్రసార వ్యవస్థలు, మౌలిక వసతులపై అక్రిడిటేషన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్, అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ హరేందిర ప్రసాద్ ఆదేశాల మేరకు ఈ వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టారు. అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లాలోని వివిధ న్యూస్ నెట్‌వర్క్ కేంద్రాలను సందర్శించి అక్కడి ప్రసార వ్యవస్థను పరిశీలించారు. ముఖ్యంగా ఆయా సంస్థల్లో ఏర్పాటు చేసిన స్టూడియో, సర్వర్ రూమ్, టెలికాస్టింగ్ విభాగాలు, ప్రసార సాంకేతిక పరికరాలు, కార్యాలయ మౌలిక వసతులు తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. న్యూస్ చానళ్ల నిర్వహణకు సంబంధించి అందుబాటులో ఉన్న సాంకేతిక సదుపాయాలు, ప్రసార కార్యకలాపాల నిర్వహణ విధానం, స్టూడియోలోని ఏర్పాట్లు, సర్వర్ రూమ్‌లోని సాంకేతిక వ్యవస్థ, టెలికాస్టింగ్‌కు సంబంధించిన పరికరాలు తదితర అంశాలను కమిటీ సభ్యులు పరిశీలించారు. సంబంధిత వివరాలను నమోదు చేసుకుని, నిబంధనల మేరకు వెరిఫికేషన్ ప్రక్రియను కొనసాగించారు. ఈ తనిఖీల కార్యక్రమంలో సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ బి. పద్మజ పాల్గొని, వివిధ న్యూస్ నెట్‌వర్క్ కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. అక్రిడిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా సంస్థల వివరాల పరిశీలనలో కమిటీ సభ్యులతో కలిసి ఆమె పాల్గొన్నారు. జిల్లాలో పనిచేస్తున్న మీడియా సంస్థల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవ పరిస్థితులను నిర్ధారించడంలో భాగంగానే ఈ వెరిఫికేషన్ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కమిటీ పరిశీలన అనంతరం నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో డి ఎం ఏ సి మెంబెర్స్ ముమ్మిడి లక్ష్మణ్, కామేశ్వరావు, కోనేటి శ్రీనివాస్ రావు, మూర్తి,గునిపే శోభన్ బాబుతదితరులు పాల్గొన్నారు.

# బాల వినాయకుని ఆలయం వద్ద భారీ అన్నదానం

## గోడెవారి తోటకి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు

అన్నవరం, (జి ఎస్ బి వార్త), సెప్టెంబర్ - 16 : అన్నవరంలో గల గోడెవారి తోటలో కొలువుతీరిన బాల వినాయకుని ఆలయం వద్ద వినాయకుని చవితి వేడుకలు పురస్కరించుకొని బుధవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గోడెవారి తోటలో నివసించేవారితో పాటు, పలువురు గ్రామస్తులు, ఆలయకమిటీ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి అన్నప్రసాదం స్వీకరించారు. పలువురు దాతలు అందరూ సంయుక్తంగా వివిధ రుచికరమైన ప్రత్యేక ఆహారపదార్థాలు అన్నదాన కార్యక్రమంలో ఏర్పాటు చేసారు. ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమం వద్ద సౌకర్యాల కల్పనకు కృషిచేసారు. ఆలయం వద్ద చవితి వేడుకలు ముగిసేవరకూ ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతీరోజూ భజనలు, భక్తిగీతాలాపన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



# అమ్మాజీ కోరికతో ఆలయం.. అధికారుల చర్యతో ఆవేదన

## 29 వారాల్లోనే భక్తుల ఆదరణ.. ఇంతలోనే స్వాధీనం

### ఆలయ స్వాధీనంపై ధర్మకర్త కన్నీటి ఆవేదన 'ముందుగా చెప్పి ఉంటే బాగుండేది'

### 'స్వాధీనాన్ని తప్పుపట్టడం లేదు.. తీరునే ప్రశ్నిస్తున్నాం'

### భక్తుల సేవలు కొనసాగించాలని విజ్ఞప్తి

### తల్లి సంకల్పంతో నిర్మించిన ఆలయాన్ని స్వాధీనం చేసుకోవడంపై దొరబాబు స్పందన

### పక్కనే మరో ఆలయం.. మరి అక్కడెందుకు స్వాధీనం లేదు?: భక్తులు



కరప, కాకినాడ, సెప్టెంబర్ 16: తల్లి కోరికతో నిర్మించిన ఆలయం.. అనతికాలంలోనే భక్తుల విశ్వాసానికి కేంద్రంగా మారింది. ఉచిత దర్శనాలు, సామూహిక కుంకుమ పూజలు, అన్నదానం, చీరల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలతో భక్తులకు చేరువైంది. ఆలయం నిర్మించిన 29 వారాల్లోనే లక్షలాది మంది భక్తులకు సేవలందించిన నేపథ్యంలో.. అనూహ్యంగా దేవాదాయ శాఖ అధికారులు ఆలయాన్ని స్వాధీనం చేసుకోవడం తనను తీవ్రంగా కలచివేసిందని కాశీ వారాహి అమ్మవారి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చిక్కాల వీర వెంకట సత్యనారాయణ (దొరబాబు) ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ--రామచంద్రపురం ప్రధాన రహదారిలోని కొరుపల్లిలో వేంచేసిన కాశీ వారాహి అమ్మవారి ఆలయం వద్ద బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మంగళవారం తాను ఆలయంలో లేని సమయంలో దేవాదాయ శాఖ అధికారులు వచ్చి ఆలయాన్ని స్వాధీనం చేసుకున్నారని, హ్యాండోవర్‌కు సంబంధించిన నోటీసులను ఆలయ గోడలకు అతికించి వెళ్లారని తెలిపారు. సమస్య ఏదైనా ఉంటే ముందుగా తమకు సమాచారం ఇచ్చి, చర్చించి, పరిష్కరించుకునే అవకాశం కల్పించి ఉంటే బాగుండేదన్నారు. ఎలాంటి సమాచారం లేకుండా అధికారులు వ్యవహరించిన తీరు తనను తీవ్రంగా బాధించిందని పేర్కొన్నారు. చాలామంది భక్తులు కాశీ వెళ్లలేక అక్కడి వారాహి అమ్మవారిని దర్శించుకోలేకపోతున్నారని దొరబాబు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు కాశీ వారాహి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించాలన్న తన తల్లి అమ్మాజీ కోరిక మేరకు ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. ఆమె కోరికను నెరవేర్చాలన్న సంకల్పంతో కాశీ వారాహి అమ్మవారికి సేవ చేయడానికి ఆలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. తల్లి నేడు భౌతికంగా తమ మధ్య లేకపోయినా, ఆమె ఆశయంతో నిర్మించిన ఆలయం ద్వారా భక్తులకు సేవ చేయగలుగుతున్నామన్న సంతృప్తి ఉండేదని తెలిపారు. అయితే ఇప్పుడు అదే ఆలయాన్ని అధికారులు స్వాధీనం చేసుకోవడం తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. ఆలయం నిర్మించిన 29 వారాల్లోనే కాశీ వారాహి అమ్మవారికి భక్తుల్లో విశేష ఆదరణ ఏర్పడిందని దొరబాబు తెలిపారు. కుంకుమ పూజలు, గుప్త నవరాత్రి ఉత్సవాలు తదితర కార్యక్రమాలను నిర్వహించామని చెప్పారు. ఇప్పటివరకు రెండు లక్షల మందికి పైగా భక్తులకు అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. భక్తుల నుంచి ఎటువంటి రుసుము వసూలు చేయకుండా ఉచిత దర్శనాలు కల్పిస్తున్నామని, సామూహిక కుంకుమ పూజలు, అన్నదానం, చీరల పంపిణీ వంటి కార్యక్రమాలను కూడా ఉచితంగానే నిర్వహిస్తున్నామని వివరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవా కార్యక్రమాలను కొనసాగించడమే తమ ఉద్దేశమన్నారు. ఆలయాన్ని దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకోవడాన్ని తాము తప్పుపట్టడం లేదని దొరబాబు స్పష్టం చేశారు. అయితే అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా వ్యవహరించిన తీరునే ప్రశ్నిస్తున్నామని చెప్పారు. సమస్య ఏదైనా ఉంటే తమతో మాట్లాడి, నిబంధనలు వివరించి, అవసరమైన చర్యలు తీసుకుని ఉంటే తాము కూడా అర్థం చేసుకునేవాళ్లమన్నారు. రాష్ట్రంలో అనేక ఆలయాలు ఉన్నాయని, తమ ఆలయాన్నే దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకోవాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందో అధికారులు స్పష్టం చేయాలని ప్రశ్నించారు. తాము చట్టాలను, వ్యవస్థలను గౌరవిస్తామని, వాటిపై పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఇకపై దేవాదాయ శాఖ ఆధ్వర్యంలోనైనా ఆలయంలో భక్తులకు ఉచిత దర్శనం కొనసాగించాలని దొరబాబు కోరారు. ఇప్పటివరకు నిర్వహిస్తున్న కుంకుమ పూజలు, అన్నదానం, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలను యథావిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలయ నిర్మాణం కోసం 110 గజాల స్థలాన్ని వినియోగించామని, మిగిలిన స్థలాన్ని తన కుమారుడి కోసం ఆసుపత్రి నిర్మించాలన్న ఉద్దేశంతో కొనుగోలు చేసినట్లు దొరబాబు వివరించారు. ఆలయం, ఆసుపత్రి నిర్మాణం వెనుక తమ కుటుంబం సేవా సంకల్పం ఉందని తెలిపారు. తన తల్లి అమ్మాజీ ఆశయంతో ప్రారంభమైన కాశీ వారాహి అమ్మవారి ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక సేవలు అందించాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. జరిగిన పరిణామాలపై చట్టపరమైన వ్యవస్థలపై తనకు పూర్తి నమ్మకం ఉందని, 'అన్నింటికీ కాలమే సమాధానం చెబుతుంది' అని దొరబాబు పేర్కొన్నారు. కాగా కాశీ వారాహి అమ్మవారి ఆలయాన్ని దేవాదాయ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో భక్తుల్లో పలు ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా పక్కనే ఉన్న తాళ్లరేవు మండలం మట్లపాలెంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని ఏర్పాటు చేసి చాలా సంవత్సరాలు గడిచినా, ఇప్పటివరకు దేవాదాయ శాఖ ఎందుకు స్వాధీనం చేసుకోలేదన్న ప్రశ్న భక్తుల్లో చర్చనీయాంశంగా మారింది. ఒక ఆలయానికి సంబంధించి దేవాదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నప్పుడు, అదే ప్రాంతంలో చాలాకాలంగా కొనసాగుతున్న ఇతర ఆలయాల విషయంలో శాఖ అనుసరిస్తున్న విధానం ఏమిటన్నది స్పష్టం కావాల్సి ఉందని భక్తులు అంటున్నారు. ఆలయాల నిర్వహణ, స్వాధీనం, పరిపాలనకు సంబంధించి ఒకే విధమైన నిబంధనలు, ప్రమాణాలు వర్తిస్తాయా? లేక ఆలయాల వారీగా పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకుంటారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కాశీ వారాహి అమ్మవారి ఆలయాన్ని స్వాధీనం చేసుకునే ముందు తమకు సమాచారం ఇవ్వకుండా అధికారులు వ్యవహరించడంపై ఆలయ ధర్మకర్త దొరబాబు ఇప్పటికే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇతర ఆలయాల విషయంలో దేవాదాయ శాఖ తీసుకున్న చర్యలు, అనుసరించిన విధానాన్ని కూడా అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే మట్లపాలెం మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి సంబంధించిన పరిపాలనా, చట్టపరమైన పరిస్థితులు ఏమిటన్నది దేవాదాయ శాఖ అధికారుల వివరణతోనే స్పష్టమవుతుంది. ప్రస్తుతం కాశీ వారాహి ఆలయ స్వాధీనంపై భక్తుల్లో నెలకొన్న చర్చ నేపథ్యంలో దేవాదాయ శాఖ అధికారులు ఈ అంశంపై ఏ విధంగా స్పందిస్తారు? ఎలాంటి వివరణ ఇస్తారు? వారి తదుపరి చర్యలు ఎలా ఉంటాయి? అన్నది వేచి చూడాల్సి ఉంది.

# పులి దాడిలో మృతి చెందిన ఆవుకు పరిహారం అందజేత

## బాధిత రైతుకు రూ.35,000/- పరిహారం అందించిన అటవీ శాఖ అధికారులు



శంఖవరం, (జి ఎస్ బి వార్త), సెప్టెంబర్ - 16 : పులి దాడిలో మృతి చెందిన ఆవుకు అటవీ శాఖ అధికారులు నష్టపరిహారం బుధవారం అందించారు. ఈనెల 11న బెంగాల్ టైగర్ ఆవెల్తి అటవీ ప్రాంతంలో సంచరించి గోము ధర్మరాజుకు చెందిన అడవి సమీపంలోని పొలం వద్ద మేతకు వెళ్లిన ఆవుపై పులి దాడి చేసింది. ఈ దాడిలో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న రైతు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాడు.సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు పరిశీలించారు. ఇది పులి దాడేనని నిర్ధారించి, పంచనామా నిర్వహించారు. బాధిత రైతుకు అండగా ఏలేశ్వరం రేంజ్ అధికారి కె. దుర్గాప్రసాద్ బుధవారం ఏలేశ్వరం అటవీ క్షేత్ర కార్యాలయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం 35,000/- వేల రూపాయలు డిడి రూపంలో నష్టపరిహారాన్ని అందజేశారు.అడవి సమీప ప్రాంతాల్లో పశువులను వదలవద్దని, అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా రైతులకు అటవీ శాఖ అధికారులు సూచించారు. పులి సంచరిస్తున్న ప్రాంతంలో కెమెరా ట్రాప్ లు ఏర్పాటు చేసి నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి ఫారెస్ట్ అధికారి శ్యాంకుమార్, అసిస్టెంట్ బీట్ అధికారి రాజ్ కుమార్ అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలో "రౌతు" సందడి

రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 16 : వినాయకచవితి పర్వ దినం సందర్భంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే,రుడా మాజీ చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు నగరంలో పలు గణపతి ఉత్సవ పందిళ్ళను సందర్శించి వినాయక స్వామికి పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా వాకచర్ల కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మంటపాన్ని ఆయన సందర్శించారు. ఇదే సందర్భంలో ఏపీ ఐఐసీ మాజీ చైర్మన్ శివరామ సుబ్రహ్మణ్యం అక్కడ స్వామి వారిని దర్శించుకున్నారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.